
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
జన్మదిన శుభాకాంక్షలు ....ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు...
కోర్టు నోటీసులు/పబ్లిక్/ కంపెనీ నోటీసులు
మొదలగు ప్రకటనల కోసం
ఈ 8886022523,9000621111
9948725373
నెంబర్లలో సంప్రదించగలరు

సంపుటి 16 సంచిక 37 విశాఖపట్నం శుక్రవారం 29 సెప్టెంబరు 2023 8 పేజీలు వెల : 5.00



# టీడీపీ-జనసేన ఉమ్మడి మేనిఫెస్టో..

## పవన్ వారాహి యాత్ర తర్వాత ఉమ్మడి కార్యాచరణ


చంద్రబాబు అరెస్ట్ తర్వాత ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ వ్యూహాలు మారుతున్నాయి. తెలుగుదేశం పార్టీతో జనసేన పొత్తు కుదరడంతో రెండు పార్టీలు ఉమ్మడి వేదిక ద్వారా ముందుకెళ్లాలని నిర్ణయించాయి. త్వరలోనే రాష్ట్ర స్థాయి ఉమ్మడి కార్యాచరణ కమిటీ కూడా ఏర్పాటు చేయనున్నాయి ఇరు పార్టీలు. ఇప్పటికే దీనిపై టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రకటన చేశారు. సాధారణ ఎన్నికలకు గతంలో ఎప్పుడూ లేని విధంగా చంద్రబాబు రకరకాల వ్యూహాలతో ముందుకెళ్లారు. తన వైఖరికి భిన్నంగా అభ్యర్థులను ప్రకటించుకుంటూ రావడం, ఇంచార్జిల నియామకాలతో దూకుడుగా ముందుకెళ్లారు చంద్రబాబు. భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో జనంలోకి వెళ్లారు. ఇప్పటికే రాజమహేంద్రవరం మహానాడులో మొదటివిడత మేనిఫెస్టో ప్రకటించిన చంద్రబాబు. వచ్చే విజయదశమి రోజు మహిళల సమక్షంలో మేనిఫెస్టో ప్రకటిస్తానని చెప్పారు. ఇంతలో ఉన్నట్టుండి అధినేత అరెస్ట్ అయ్యి జైలుకు వెళ్లడంతో తెలుగుదేశం పార్టీలో ఒక్క సారిగా కుదుపు వచ్చింది. పార్టీ కార్యక్రమాలకు బ్రేక్ పడింది. దాదాపు 20 రోజులకు పైబడి పార్టీ కార్యక్రమాలు నిలిచిపోయాయి. పార్టీ నేతలు, కార్యకర్తలంతా తమ అధ్యక్షుడు చంద్రబాబు అరెస్ట్‌కు వ్యతిరేకంగా ధర్నాలు, ఆందోళనలు చేస్తున్నారు తప్ప పార్టీలో ఇతర కార్యక్రమాలు నిర్వహించడం లేదు. అయితే నాలుగురోజుల క్రితం ఏర్పాటు చేసిన టీడీపీ పొలిటికల్ యాక్షన్ కమిటీ రాజకీయ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లే పనిలో పడింది. ఇప్పటికే జనసేనతో పొత్తు కుదరడంతో రెండు పార్టీలు ఎలా సమన్వయం చేసుకోవాలనే దానిపై పొలిటికల్ యాక్షన్ కమిటీ ఫోకస్ పెట్టింది. రెండు పార్టీల నాయకులతో కలిసి త్వరలోనే జేఏసీ ఏర్పాటు చేసి అన్ని కార్యక్రమాలు నిర్వహించేలా ముందుకెళ్తున్నారు టీడీపీ నేతలు. ఇక ఎన్నికల మేనిఫెస్టో విషయంలో కూడా ఉమ్మడి మేనిఫెస్టో ప్రకటించే ఆలోచనలో మిత్రపక్షాలు ఉన్నాయి.

**పొత్తుల తర్వాత మారనున్న మేనిఫెస్టో**

ఎన్నికల కోసం రెండు పార్టీలు కలిసే ముందుకెళ్లనున్నట్లు టీడీపీ నేతలు ప్రకటించారు. అయితే విజయదశమి నాడు ప్రకటించాలనుకున్న టీడీపీ మేనిఫెస్టో కూడా ఇక లేనట్లే అంటున్నారు ముఖ్య నేతలు.

# ఒప్పందం ముగిశాక కొత్త రేటుకే విద్యుత్..

## డిస్కమ్‌లకు కేంద్రం కళ్లెం



అమరావతి, : విద్యుత్ కొనుగోళ్లు, విక్రయాలపై కేంద్ర ప్రభుత్వం తాజాగా పలు మార్గదర్శకాలను విడుదల చేసింది. విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)లతో విద్యుత్ కొనుగోలు ఒప్పందం (పీపీఏ) ముగిసిన విద్యుత్ ఉత్పత్తి సంస్థ (జెన్‌కో)లు కరెంటును నేరుగా ఎవరికైనా అమ్ముకొనే అవకాశం కల్పించింది. ఏదైనా జెన్‌కో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించినప్పుడు డిస్కంలతో పీపీఏ కుదర్చుకుంటుంది. ఇది సాధారణంగా 12 ఏళ్ల నుంచి 25 ఏళ్ల వరకూ ఉంటుంది. ఈ ఒప్పందం గడువు ముగిసిన తరువాత కూడా డిస్కమ్‌లు అదే రేటుకి అదే జెన్‌కో ద్వారా విద్యుత్‌ను తీసుకునే వెసులుబాటు ఇప్పటివరకూ ఉంది. అప్పుడు కేంద్రం ఈ వెసులుబాటు లేకుండా చేసింది. గడువు ముగిసిన తరువాత కొంటే జెన్‌కోలకు నష్టం వాటిల్లుతుందన్నది కేంద్రం చెబుతున్న కారణం. దీంతో జెన్‌కోలు పీపీఏల గడువు ముగిసిన తరువాత ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ (ఐఈఎక్స్) లోగానీ, ఎక్కువ ధర ఇచ్చే డిస్కమ్‌లకు గానీ విద్యుత్‌ను విక్రయించుకోవచ్చు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ - విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో కరెంటును పీపీఏలు ముగిసిన తరువాత విక్రయించేందుకు సెంట్రల్ పూల్ విధానాన్ని కేంద్రం కొత్తగా తీసుకువచ్చింది. కేంద్రానికి చెందిన పదహారు ప్లాంట్లలో విద్యుత్‌ను డిస్కమ్‌లు ముందస్తు దరఖాస్తు ద్వారా కొనుక్కొనే అవకాశం కల్పించింది. కొనుగోలు ఒప్పందాన్ని కూడా ఐదేళ్లకు పరిమితం చేసింది. పీపీఏలు చేసుకోగా మిగిలిన విద్యుత్‌ను ఐఈఎక్స్‌లోనే విక్రయిస్తారు.

**అంతా ఐఈఎక్స్‌లోనే..**

విద్యుత్‌ను అమ్మాలన్నా, కొనాలన్నా ఇప్పుడు జెన్‌కోలు, డిస్కమ్‌లకు ఉన్న ప్రధాన మార్కెట్ ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారిటీ అనుమతితో 2008 జూన్ 27న ప్రారంభమైన ఐఈఎక్స్ 2017లో స్టాక్ మార్కెట్లో లిస్టెడ్ కంపెనీగా మారింది. అప్పటినుంచి విద్యుత్ క్రయ, విక్రయాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. (మిగతా 2లో..)

# డిమాండ్ల సాధన కోసం పంజాబ్ రైతుల పోరుబాట



చండీఘడ్ : పంజాబ్ రైతులు తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ మళ్లీ పోరుబాట పట్టారు. మూడు రోజుల రైల్ రోకో ఆందోళనలో భాగంగా రైతులు రైల్ ట్రాక్‌లపైకి చేరి నిరసన తెలపడంతో ఫిరోజ్‌పూర్ డివిజన్‌లో 18 రైళ్లు నిలిచిపోయాయి. వరదల్లో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ఆర్థిక సాయం ప్రకటించడంతో పాటు, గిట్టుబాటు ధరకు చట్టబద్ధత కల్పించడం, రుణ మాఫీ వంటి పలు డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ నేతృత్వంలో పలు రైతు సంఘాలు మూడు రోజుల పాటు రైల్ రోకోకు పిలుపు ఇచ్చాయి. రైల్ రోకో తొలి రోజులో మొత్తం 18 రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని ఫిరోజ్‌పూర్ డివిజన్‌కు చెందిన రైల్వే అధికారి వెల్లడించారు. దూర ప్రాంతాలకు వెళ్లే రైళ్లను దారి మళ్లించామని అధికారులు తెలిపారు. తమ డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. 2021లో లఖింపూర్ ఖేరి ఘటనలో ప్రధాన నిందితుడు కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా తేని కుమారుడు ఆశిష్ మిశ్రాపై చర్యలు చేపట్టాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. పంజాబ్ రైతులకు అన్యాయం చేయాలని ఎవరైనా తలపెడితే పంజాబ్ రైతులకు హరియాణ రైతులు కూడా బాసటగా నిలుస్తారని కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీకి చెందిన శర్వన్ సింగ్ పంధేర్ వెల్లడించారు.

## ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ కన్నుమూత!



చెన్నై: భారతదేశ హరిత విప్లవ పితామహుడు, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ ఇక లేరు. 98 ఏళ్ల వయసున్న స్వామినాథన్ చెన్నైలోని ఆయన నివాసంలో ఈ రోజు తుది శ్వాస విడిచారు..1925 ఆగష్టు 7న మద్రాను ప్రెసిడెన్సీలోని కుంభకోణం ప్రాంతంలో స్వామినాథన్ జన్మించారు. ఆహార వృద్ధిలో భారత్ స్వయం సమృద్ధి సాధించేందుకు విశేష కృషి చేశారు. అధిక దిగుబడినిచ్చే వరి రకాలను అభివృద్ధి చేయడంలో స్వామినాథన్ కీలకపాత్ర పోషించారు. ఇది భారతదేశంలోని తక్కువ ఆదాయ గల రైతులు ఎక్కువ దిగుబడిని ఉత్పత్తి చేయడానికి సహాయపడింది. స్వామినాథన్ 1987లో చెన్నైలో ఎం ఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను స్థాపించారు. దాని ద్వారా ఆయన మొదటి ప్రపంచ ఆహార బహుమతిని అందుకున్నారు. స్వామినాథన్ అనేక అవార్డులను అందుకున్నారు. 1971లో రామన్ మెగసెసే అవార్డు, 1986లో ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వరల్డ్ సైన్స్ అవార్డు అందుకున్నారు..

## అధికారిక నివాస పునరుద్ధరణపై సీబీఐ దర్యాప్తు


### మోదీ సర్కార్‌పై కేజ్రీవాల్ కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : తన నివాసం పునర్నిర్మాణం విషయంలో తలెత్తిన ఆరోపణలపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మౌనం వీడారు. నివాసం రెనోవేషన్ కేసులో సీబీఐ ఎలాంటి అక్రమాలకు గుర్తించకుంటే ప్రధాని నరేంద్ర మోదీ తన పదవికి రాజీనామా చేస్తారా అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. కేజ్రీవాల్ నివాసం పునర్నిర్మాణానికి ఢిల్లీ ప్రభుత్వం రూ. 45 కోట్లు వెచ్చిస్తోందని, ఈ పనుల్లో అక్రమాలపై బీజేపీ ఆరోపణలు గుప్పించిన మీదట కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఈ వ్యవహారంపై సీబీఐ విచారణకు ఆదేశించింది. సీబీఐ విచారణ నేపథ్యంలో కేజ్రీవాల్ తన ఇంటి పునర్నిర్మాణ వ్యవహారంపై స్పందించారు. ఈ కేసులో సీబీఐకి ఏమీ దొరకదని తాను సీబీఐ విచారణను స్వాగతిస్తున్నానని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఎన్ని బూటకపు విచారణలు చేపట్టినా కేజ్రీవాల్ తలవంచడని ఆయన స్పష్టం చేశారు. సీబీఐ విచారణకు కేంద్రం ఆదేశించడం ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళనకు గురయ్యారని వెల్లడిస్తోందని అన్నారు. తనపై కేంద్రం 50 విచారణలకు ఆదేశించిందని, లిక్కర్ స్కామ్, బస్సులు, స్కూల్స్, రోడ్స్ అంటూ ఎన్నో కేసులపై దర్యాప్తులు జరిపిస్తోందని కేజ్రీవాల్ పేర్కొన్నారు. గత 8 ఏండ్లుగా తనపై 33కిపైగా కేసులు నమోదు చేసి విచారణ చేపడుతున్నారని దుయ్యబట్టారు. ఇంటి పునర్మిర్మాణం పేరుతో మరో కేసును తెరపైకి తెచ్చారని, ఈ కేసులో వారు సాధించేది ఏమీ లేదని, విచారణను తాను స్వాగతిస్తున్నానని కేజ్రీవాల్ తెలిపారు.

# చరిత్ర సృష్టించిన అనూష్..

### గుర్రపుస్వారీలో భారత్‌కు తొలి పతకం



ఆసియా క్రీడల్లో అనూష్ అగర్వాల్ చరిత్ర సృష్టించాడు. ఈక్వెస్ట్రియన్ డ్రెసేజ్ (గుర్రపు స్వారీ) వ్యక్తిగత విభాగంలో భారత్‌కు తొలి పతకాన్ని అందించి చరిత్ర పుట్టల్లో నిలిచిపోయాడు. గురువారం జరిగిన డ్రెసేజ్ ఈవెంట్ ఫైనల్లో అనూస్ మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సొంతం చేసుకున్నాడు. ఇక్వెస్ట్రియన్ వ్యక్తిగత విభాగంలో భారత్‌కు ఇదే తొలి పతకం. టీమ్ ఈవెంట్‌లో ఇప్పటికే భారత్ స్వర్ణ పతకం గెలుచుకున్న విషయం తెలిసిందే. అనూష్ అగర్వాల్, సుదీప్తి హజెలా, హృదయ్ విపుల్, దివ్యకృతి సింగ్‌లతో కూడిన భారత జట్టు రెండు రోజుల క్రితమే ఈక్వెస్ట్రియన్ డ్రెసెజ్ ఈవెంట్‌లో తొలి స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించారు. ఇప్పుడు అనూష్ ఈ విభాగంలో భారత్‌కు రెండో పతకాన్ని అందించాడు.

bahujan bazaar
బహుజన బజార్
www.bahujanbajaar.in
bahujan bazaar



మిత్రులందరికీ జై భీం,
మన పోరాట యోధురాలు ఝల్‌కరీ భాయీ చరిత్రను వక్రీకరించి ఝాన్సీలక్ష్మీబాయి చరిత్రను మన చేత ప్రచారం చేయించిన విషయం మీకు తెలుసు దీనకీ కారణం మన రచయితలను మనం ప్రోత్సహించకపోవడం. అదేవిధంగా మన రచనలు ప్రతి ఊరులో అందుబాటులో లేకపోవడం వల్ల మన బహుజనవాదం వెనుకబడుతున్న విషయం కూడా మన అందరికీ తెలుసు.

అందువల్ల బహుజన రచనలను అన్నింటిని మీరు ఆర్డరు చేసిన వెంటనే మీకు అందించే విధంగా చేద్దాం. బహుజన రచయితలను ఆర్థికంగా బలోపేతం చేయడం వల్ల మన చరిత్రలను వెలికితీసే విధంగా చేద్దాం. పుస్తకాలను కొనండి, చదవండి, హాస్టల్ పిల్లలకు బహుమానం ఇవ్వండి.

లాభాలు

బహుజన బజార్‌లో పుస్తకాలు కొనండి, చదవండి, చదివించండి. హాస్టల్ పిల్లలకు బహుమతిగా ఇవ్వండి

ఉచితం: రూ.1000/- తో సభ్యత్వం తీసుకున్న వారికి సంవత్సర కాలంలో పుస్తకాల రవాణా ఖర్చులు ఉచితం.
రూ.500/- లకు పైన కొనుగోలు చేసే పుస్తకాలపై రవాణా ఖర్చులు ఉచితం.

ప్రతి యొక్క బహుజనుడు కనీసం ఒక పుస్తకాన్ని కొని హాస్టల్ పిల్లలకు ఉచితంగా ఇచ్చి బహుజనాభివృద్ధి తోడ్పడండి.

జై భీం, జై పూలే, జై బహుజన

డాక్టర్ కె.శివ భాగ్యారావు బహుజన IRS-vrs
చైర్మన్, స్నేహ గ్రూప్

## శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఆరోగ్యశ్రీ సేవలు ప్రశంసనీయం



చీరాల, సెప్టెంబర్ 28, ప్రజాపాలన : శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఆరోగ్యశ్రీ సేవలు ప్రశంసనీయమని, ఆరోగ్యశ్రీ రోగులకు అత్యంత నాణ్యమైన సేవలు అందించడం అభినందనీయమని, ఏపీ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ యాదాల. అశోక్ బాబు, హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజును, హాస్పిటల్ యాజమాన్య ప్రతినిధులను, వైద్య సిబ్బందిని అభినందించారు. చీరాల శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ను, ఏపీ ఆరోగ్య శ్రీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ యాదాల అశోక్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా, వైద్యం పొందుతున్న పేషెంట్లను, ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీకి జన్మనిచ్చింది వైయస్.రాజ శేఖర్ రెడ్డి అయితే, పునర్జన్మనిచ్చింది ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చి దిద్దటమే, సీఎం.జగన్మోహన్ రెడ్డి లక్ష్యం అని, ఆరోగ్యశ్రీ ద్వారా నాణ్యమైన వైద్యం అందించాలని, వైద్య సిబ్బందిని ఆదేశించారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పోస్టర్ను ఆవిష్కరించారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్న, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ యాజమాన్యాన్ని, వైద్య సిబ్బందిని, డాక్టర్ అశోక్ బాబు అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న వారికి జనరల్, లాప్రోస్కోపీ ఆపరేషన్లు, హెర్నియా, ఎముకల ఆపరేషన్ లు, కిడ్నీలో రాళ్లు ఉన్నవారికి, చెవి ముక్కు, గొంతు ఆపరేషన్ ఉచి తంగా చేస్తున్నామని, చీరాలలో మొట్టమొదటిసారిగా డయాలసిస్ సౌకర్యం కలిగిన ఏకైక హాస్పిటల్ శ్రీ కామాక్షి కేర్ హాస్పి టల్ అని స్పష్టం చేస్తూ, ఆరోగ్య శ్రీ ద్వారా అందించిన అరుదైన వైద్య సేవలను వివరించారు. కార్యక్రమంలో శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి, ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్ కృష్ణ చైతన్య చౌదరి, జనరల్ సర్జన్ కాటూరి శ్యాంబాబు, డాక్టర్ నరేష్,హాస్పిటల్ జీఎం తాడివలస సురేష్ ఆరోగ్యమిత్ర అనిల్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత ఘనంగా గుర్రం జాషువా జయంతి వేడుకలు



చీరాల, సెప్టెంబర్ 28, ప్రజాపాలన : నవయుగ కవి చక్రవర్తి, పద్మభూషణ్, కవి కోకిల, కళా ప్రపూర్ణ, కవితా విశారద, కవి దిగ్గజం గుర్రం జాషువా జయంతి సందర్భంగా, చీరాల మండలం 'విజయనగర్ కాలనీ లో అత్యంత ఘనంగా జాషువా జయంతి వేడుకలను నిర్వహించారు. తొలుత జాషువా చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను పలువురు వక్తలు వివరిస్తూ,'కవిత్వమే ఆయుధంగా మూఢాచారాలపై తిరగబడ్డ ఆధునిక తెలుగు కవి గుర్రం జాషువా అని, వడగాల్పు నా జీవితం... వెన్నెల నా సాహిత్యం అంటూ...., పేదరికం, వర్గ సంఘర్షణ, ఆర్థిక అసమానతలపై పోరాడిన, అభ్యుదయ వాది జాషువా...అని అన్నారు. జాషువా 36గ్రంథాలు, కవితా ఖండిక లు రచించారని, వాటిలో ము ఖ్యంగా గబ్బిలం, ఫిరదౌసి, కాందిశీకుడు, ముసాఫరులు, క్రీస్తు చరిత్ర వంటివి ఎంతో ప్రముఖమైనవి ఉన్నాయన్నారు. సమాజంలోని అసమానతలు, వివక్షతలను పారద్రోలడమే లక్ష్యంగా, జాషువా కవితా శైలి సామాజిక ప్రయోజనాన్ని ఆశించి కొనసాగిందని, భవిష్యత్ తరాలు, జాషువా రచనలను స్ఫూర్తిగా తీసుకొని, ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మాజీ మండల ఉపాధ్యక్షులు దుడ్డు భాస్కర రావు, తేళ్ల వెంకటస్వామి, బుడంగుంట్ల లక్ష్మీనరసయ్య, గొర్రెపాటి రవి కుమార్, దుడ్డు వందనం, తేళ్ల సుబ్బారావు, నూనె పోలయ్య, దుడ్డు వెం కటేశ్వర్లు, అత్తోట స్టాలిన్, కృపారావు, బొంతా బాబూరావు, తేళ్ల సైమన్, అంకయ్య, యాకోబు, పౌలు, సాగర్, ఆయా రంగాల ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒప్పందం ముగిశాక కొత్త రేటుకే విద్యుత్..

(మొదటి పేజీ తరువాయి)

29 రాష్ట్రాలు, 5 కేంద్ర పాలిత ప్రాంతాల్లో 55కు పైగా విద్యుత్ పంపిణీ సంస్థలు, 100కు పైగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, 1800కుపైగా పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి సంస్థలు, 1,600కుపైగా వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు ఐఈఎక్స్‌లో చేరాయి. గత నెలలో ఐఈఎక్స్‌లో 8,468 మిలియన్ యూనిట్ల లావాదేవీలు జరిగాయి. యూనిట్ సగటు ధర రూ.6.89గా ఉంది. బహిరంగ మార్కెట్లో విద్యుత్ లావా దేవీలకు జెన్‌కోలు, డిస్కమ్‌ల నుంచి గరిష్ఠంగా యూనిట్‌కు 2 పైసలు రుసుమును (ఐఈఎక్స్) వసూలు చేస్తోంది.

# డాక్టర్ చదలవాడ రేణు బాబు ఆధ్వర్యంలో 16వ రోజు కు చేరుకున్న రిలే నిరాహార దీక్ష



పల్నాడు జిల్లా నరసరావుపేట .సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి.) :టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టను ఖండిస్తూబి బి16వ రోజు జరుగుతున్న రిలే నిరాహార దీక్ష..క్లస్టర్ నెం 5 దండా శివరామకృష్ణ ఆధ్వర్యంలో 16వ రోజు రిలే నిరాహార దీక్షలో కూర్చున్న నరసరావుపేట మండలం క్లస్టర్ యూనిట్ బూత్ కన్వీనర్ మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు దీక్షలో కూర్చున్న వారికి పూలమాల వేసి దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్, వాసిరెడ్డి రవి , పులి వెంకటరామిరెడ్డి , బొడ్డపాటి పెరయ్య . ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ లోటు బడ్జెట్ తో ఏర్పడిన నవ్యాంధ్రని ఐదేళ్లపాటు ఏ లోటు లేకుండా పాలన చేసి అభివృద్ధిలో నెంబర్ వన్ చేసిన హీరో చంద్రబాబు గారు అని అన్నారు అంతేకాకుండా విభజిత ఆంధ్రప్రదేశ్లో జీరో గా ఉన్న ఐటీ ఇతర పరిశ్రమలను ఐదేళ్లలో అష్ట కష్టాలు పడి రప్పించిన అసలు సినలు నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గారు అని తెలియజేశారు సాఫ్ట్ వెర్ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి లక్షలాది యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన నేత చంద్రబాబు నాయుడు గారు అలాంటి మహోన్నత వ్యక్తిని ఈరోజు అక్రమ కేసు పెట్టి శునకా ఆనందం పొందుతున్న జగన్మోహన్ రెడ్డికి త్వరలో బుద్ధి చెప్తాం చంద్రబాబు గారు కడిగిన ముత్యం లాగా బయటకు వస్తారని తెలియజేశారు అనంతరం డా"చదలవాడ అరవింద బాబుగారు, డా"కడి యాల వెంకటేశ్వ రావుగారు, గోనుగుంట్ల కోటేశ్వర రావు గారు, డా" వీరయ్యచౌదరి , డా" గౌతమి, డా"హారిక ,డా" భాగ్యలక్ష్మి ,షేక్.హాజీ హుస్సేన్ బాషా,జనసేన పార్టీ నాయకులు హుస్సేన్ రావు , దీక్ష విరమింప చేశారు ఈ కార్యక్రమంలో బొడ్డపాటి పెరయ్య, పులిమి వెంకటరామీరెడ్డి, వాసిరెడ్డి రవి, కొల్లి వెంకటేశ్వర్లు, గొట్టిపాటి జనార్దన్ బాబు,మాజీటి వెంకటేష్, దండ శివరామకృష్ణ,కాసా రాంబాబు, కసా ఆంజనేయులు, గంగుల పెద్దిరెడ్డి, మక్కెన ఆంజనేయులు, కనుమూరి రమేష్,కాకర్ బ్రహ్మయ్య, మందడి ప్రభుదాస్, మీట్ట నాగేశ్వరావు, చల్లగుల్ల శ్రీనివాసరావు, చల్లగుల్ల హరికృష్ణ, ఉడత రాఘవ, కూరపాటి పెద్దశ్రీనివాసరావు, అబ్బురి శ్రీనివాసరావు, దండ నాగేశ్వరావు,ఇర్ల రమేష్, వీరయ్య ,మహిపాతి శ్రీనివాసరావు, కందిమల్ల పుల్లయ్య, కోర్నెపటి ఏలీసా, వీరప్పయ్య,మన్నాను షరీఫ్, సైదా, మబు, రఫీ, రసూల్ ,గిద్దల వెంకటేశ్వర్లు, జల్లపల్లిశేషమ్మ, కనుమూరి లక్ష్మి ,శారదా, రాజ్యలక్ష్మి ,దాసరి ఉదయశ్రీ, రమణా, మొగలిపువ్వులక్ష్మి, సైదమ్మా, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గంగమ్మ చెంతకు.. నెమలిపింఛ వినాయకుడు..!

## 11 రోజుల పాటు భక్తులకు దర్శనమిచ్చిన గణనాథుడు

## 1116 కేజీల లడ్డూ భక్తులకు ఉచితంగా పంపిణీ

## యువతను ఆకట్టుకున్న ఉట్లోత్సవం








తిరుపతి రూరల్, తుమ్మలగుంట, సెప్టెంబర్ 28 (ప్రజాపాలన న్యూస్): గత పదకొండు రోజులుగా నిత్య పూజలు అందుకుంటూ భక్తులకు దర్శనమిచ్చిన భారీ నెమలిపింఛ వినాయకుడు గురువారం సాయంత్రం జరిగిన నిమజ్జనంతో గంగమ్మ ఒడికి చేరాడు. తిరుపతి జిల్లా తిరుపతి గ్రామీణ మండలం తుమ్మల గుంటలో బాల వినాయక కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ నెమలిపింఛ వినాయకున్ని వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు. వినాయక చవితి రోజు నుంచి పదకొండు రోజుల పాటు భక్తులకు దర్శనం కల్పించారు.

### కలసివచ్చిన వార్షిక బ్రహ్మోత్సవాలు

తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి 16వ వార్షిక బ్రహ్మోత్సవాలు గణేశ భక్తులకు కలసివచ్చాయి. వినాయక చవితి రోజు నుంచే శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కావడంతో తొమ్మిది రోజుల పాటు వాహన సేవలకు వచ్చిన భక్తులు అందరూ నెమలిపింఛ వినాయకుని దర్శించుకున్నారు. పెద్ద సంఖ్యలో నెమలి పింఛాలు అమర్చి ఎంతో ఆకర్షణీయంగా తయారు చేసిన వినాయకుని ప్రతిమను దర్శించి ఆనందం వ్యక్తం చేశారు.

ఫైర్ ఇంజన్ల సాయంతో నిమజ్జనం తిరుపతి నుంచి వచ్చిన రెండు ఫైర్ ఇంజన్ల సహాయంతో 30 అడుగులు ఎత్తు, 15 అడుగులు వెడల్పుతో ఏర్పాటు చేసిన భారీ నెమలిపింఛ వినాయకుని నిమజ్జనంను ఘనంగా నిర్వహించారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు ఫైర్ ఇంజన్ నుంచి వచ్చే నీటిలో సంప్రదాయం ప్రకారం పసుపు, కుంకుమలను కలిపి నిమజ్జన కార్యక్రమంను లాంచనంగా ప్రారంభించారు. అనంతరం ఫైర్ సిబ్బంది నీటిని పంపుతూ నిమజ్జనం పూర్తి చేశారు. భారీ నెమలి పింఛ వినాయకుని ప్రతిమకు నైవేద్యంగా పెట్టిన 1116 కేజీల లడ్డుతో పాటు వినాయకుని ప్రతిమకు అమర్చిన నెమలిపింఛాలను బాల వినాయక కమిటీ ఛైర్మన్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు అందరికీ ఉచితంగా పంపిణీ చేశారు.

యువతను ఆకట్టుకున్న ఉట్లోత్సవం

నెమలిపింఛ వినాయకుని నిమజ్జనంలో భాగంగా గురువారం జరిగిన ఉట్లోత్సవం యువతను ఆకట్టుకుంది. నెమలిపింఛ వినాయకుని మండపం ముందు ఉట్టి కొట్టిన కుర్రాళ్ళు సందడి చేశారు. అలాగే చివరి రోజున నెమలిపింఛ వినాయకుని దర్శనార్థం వచ్చిన భక్తులు అందరికీ ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్న ప్రసాదాలను నిరంతరాయంగా అందించారు.

## కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి.): శ్రీ త్రికోటేశ్వర స్వామి దేవస్థానం, కోటప్పకొండ నూతన పాలక మండలి గురువారం కొలువు దీరింది. చైర్మన్‌గా వంశపారంపర్య ధర్మకర్త మరియు నరసరావుపేట జమిందార్ శ్రీ మల్రాజు రామకృష్ణ కొండలరావు బహుదూర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనతోపాటు మరో 9 మంది పాలక మండలి సభ్యులు, ఎక్స్ అఫిషియో మెంబరుగా దుర్గగుడి ప్రధాన అర్చకుడు ప్రమాణ స్వీకారం చేశారు. భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు అంబటి రాంబాబు . నరసరావుపేట శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో నూతన పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది..అనంతరం పాలకమండలి చైర్మన్ గా ఆలయ వంశపారంపర్య ధర్మకర్త మరియు నరసరావుపేట జమిందార్ మల్రాజు రామకృష్ణ కొండలరావు బహుదూర్, సభ్యులుగా మట్ల లింగారెడ్డి , దివ్వెల రామకృష్ణ , దొడ్డ అనురాధ బ్రహ్మారెడ్డి , శ్రీమతి గుంటూరు లక్ష్మీ, శ్రీమతి మాడిశెట్టి స్వర్ణ , శ్రీమతి అట్లూరి సుబ్బాయమ్మ , వంపుగుడి జానకయ్య , చిలంకూరి యోగేశ్వరరావు , మీనా సుమంత్ కొండ కావూరి అప్పయ్య గురుకుల్ పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అనంతరం త్రికోటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు పాత కోటయ్య స్వామి వారి వద్దకు మెట్లు మార్గమునకు మరియు సిజిఎఫ్ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రివర్యులు అంబటి రాంబాబు మరియు నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవాదాయ శాఖ ఏ.సీ సత్యనారాయణ రెడ్డి గారు, ఈ.వో శ్రీనివాస్ రెడ్డి , డిఈ లు, ఏఈలు, కలిసి శంకుస్థాపన కార్యక్రమంలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాగార్జున యాదవ్.యనమల గారు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ శాఖల కార్పొరేషన్ చైర్మన్లు మరియు డైరెక్టర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, వార్డు ఇన్చార్జిలు, మహిళా అభిమానులు, నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన పాలకమండలి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ జన్మదిన వేడుకలు



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 28: ఆనందపురం మండలం వేములవలస పంచాయతీ ఉప సర్పంచ్, టిడిపి యువ నాయకుడు కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన భీమిలి రామాద్రి సమీపంలో గల జై శ్రీమన్నారాయణ నేత్ర విద్యాలయం విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసిసంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా నేత్ర విద్యాలయంలో గల 100 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడమే కాకుండా వారికి అవసరమైన స్టేషనరీని సమకూర్చి అందజేశారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల కరతాళ ధ్వనులు మధ్య కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ కు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా నవీన్ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాపరంగా ఎటువంటి అవసరం వచ్చినా తనను సంప్రదిస్తే ఆర్థికంగా సాయం చేయడానికి వెనుకాడ బోనని స్పష్టం చేశారు. అలాగే విద్యార్థులు కూడా క్రమశిక్షణతో ఉండి ఉన్నత శిఖరాలకు బాటలు వేసుకోవాలని కోరారు.

## మున్సిపల్ అధ్వర్యంలో గుర్రం జాషువా జయంతి

గుడివాడ : పద్మభూషణ్ గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకొని గురువారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయములో మునిసిపల్ కమీషనర్ వి.మురళీకృష్ణ గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ మృతి భాదాకరం: మాజీ మున్సిపల్ చైర్మన్ నుగలాపు



గుడివాడ : భారతదేశ హరిత విప్లవ పితామహుడు, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ చెన్నైలోని ఆయన నివాసంలో మృతి చెందడం బాదకరమాని నుగాలాపు జయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, శ్రీ శ్రీనివాస ఆటో ఇంజనీరింగ్ వర్క్స్ అధినేత మాజీ మున్సిపల్ చైర్మన్ నుగలాపు వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆహార వృద్ధిలో భారత్ స్వయం సమృద్ధి సాధించేందుకు విశేష కృషి చేశారన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడినిచ్చే వరి రకాలను అభివృద్ధి చేయడంలో స్వామినాథన్ కీలకపాత్ర పోషించారన్నారు. భారతదేశంలోని తక్కువ ఆదాయగల రైతులు ఎక్కువ దిగుబడిని ఉత్పత్తి చేయడానికి సహాయపడిందన్నారు. ఆయన మొదటి ప్రపంచ ఆహార బహుమతిని అందుకున్నారు. స్వామినాథన్ అనేక అవార్డులను అందుకున్నారు. అయన భావితరాలకు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. అనతరం అయన చిత్రపటానికి నివాళ్ళు అర్పించారు. ఈ ప్రకటనలో ట్రస్ట సెక్రటరీ నుగలాపు వెంకటసురేష్‌బాబులు

## ప్రజలకు సేవ చేయడం చాలా ఆనందం: జెడ్పిటీసీ కీర్తి సౌజన్య



కంచికచర్ల సెప్టెంబర్ 28 ప్రజాపాలన ప్రతినిధి రా జకీయంగా ప్రజలకు గ్రామాలకు అభివృద్ధి చేయడం చాలా ఆనందంగా ఉందని జెడ్పిటీసీ సభ్యురాలు అమర్లపుడి కీర్తి సౌజన్య, అన్నారు వీరులపాడు మం డల జిల్లా పరిషత్ సభ్యురాలిగా ఎన్నికై రెండు సంవ త్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కంచికచర్ల ప ట్టణంలోని గల ఆమె స్వగృహంలో నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో గు రువారం ఆత్మీయ సమావేశం కార్యక్రమంనిర్వహించా రు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయ చ రిత్ర లేని నన్ను ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు మరియు ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమా ర్ సహకారంతో రాజకీయ రంగ ప్రవేశం చేయడం జరి గిందన్నారు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, సహకారంతో 20 లక్ష ల నిధులు తెచ్చి వీరులపాడు మండలంలోని నాలు గు గ్రామాల అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు ఈ రెండు సంవత్సరాలు అన్ని విధాల సహకరించిన మీ డియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు

## సర్దార్ భగత్ సింగ్ 116వ జయంతి సందర్భంగా నివాళి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. సెప్టెంబర్ 28 (ప్రజా పాలన ప్రతినిధి.): నిరుద్యోగ యువతను మోసం చేస్తున్న ప్రభుత్వాలపై సర్దార్ భగత్ సింగ్ స్ఫూర్తితో యువత తిరుగుబాటు బావుటా ఎగురవేయడానికి యువత సిద్ధం కావాలని సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని పిలుపునిచ్చారు.సర్దార్ భగత్ సింగ్ నూట పదహారవ జయంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్యవాద దాస్య శృంఖలాల నుండి భారతదేశాన్ని విముక్తి చేయడానికై 23 ఏళ్ల చిరు ప్రాయంలోనే ప్రాణాలర్పించిన అమరవీరుడు షహీద్ భగత్ సింగ్ అని, నాటి బ్రిటీష్ పాలకులు భగత్సింగ్, రాజ్గురు, సుఖదేవ్ లను లాహోర్ జైలులో ఉరితీశారనీ, పరాయి పాలకులను దేశం నుండి తరిమికొట్టాలనే ఆకాంక్షతోనే ఆగిపోకుండా స్వతంత్ర భారతదేశంలో ఎలాంటి విధానాలు అవలంబిస్తే ప్రజలకు మేలు కలుగుతుందనే విషయంలోనూ సమగ్ర దృక్పథం కలిగిన కొద్దిమంది స్వాతంత్ర్య ఉద్యమకారుల్లో భగత్సింగ్ ఒకరని, యుక్త వయస్సులోనే స్వాతంత్ర్యోద్యమం పట్ల ఆకర్షితుడయ్యారని. 'పంజాబ్ కేసరి' లాలా లజపతిరాయ్ నాయకత్వంలో నాడు ఉధృతంగా కొనసాగుతున్న విప్లవకర ఉద్యమాల్లో భగత్సింగ్ చురుగ్గా పాల్గొన్నారని తెలిపారు. నాటి యువతను ఉత్తేజపరిచిన నౌజవాన్ భారత్ సభ, హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ అసోసియేషన్ కార్యక్రమాల్లో భగత్ సింగ్ కీలకపాత్ర పోషించారని కొనియాడారు.లిసీపీఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్లి మాట్లాడుతూ భగత్ సింగ్ స్ఫూర్తితో నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతను మోసం చేస్తూ, అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను యువత కలిసికట్టుగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.అనంతరం జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో పేదలకు భోజన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, ఏ ఐ వై ఎఫ్ పట్టణ కార్యదర్శి నిరుడి ఆనంద్, జగన్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 16 వ రోజు నందివాడ మండలం నాయకులుచే రిలే నిరాహార దీక్షలు



గుడివాడ : మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు అధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరహారదీక్షలు గురువారం 16వ రోజులకు చేరాయి. స్థానిక టిడిపి కార్యాలయంలో నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసనగా నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు అధ్వర్యంలో 16వ రోజు రిలే నిరహరదీక్షలు చేస్తున్న నాయకులకు పట్టణా, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీలు పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబును అన్యాయంగా అరెస్టు చేసిన వారికి భగవంతుడు త్వరలోనే అయన మహిమను చూపిస్తారన్నారు. ఎప్పటికైన న్యాయం గెలిచి తిరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత అధ్యక్షులు గోవాడ శివా, నాయకులు కాకరాల సురేష్, షయ్యద్ జబీన్, సింగవరపు ప్రభాకరరావు, యార్లగడ్డ సుధారాణి, కంచర్ల సుధాకర్, చాట్రగడ్డ రవికుమార్ ,పిల్లా సాల్మన్, మద్దాలి ఇస్సాక్ ,ఉప్పల వెంకటేశ్వరరావు, తాతనేని మురళీకృష్ణ, కొల్లి రమ్య, కుంతం రాజు, రామకురి సాల్మన్‌రాజు, అందుగుల యాకోబు, ఏరికిపాటి రత్నప్రసాదు, పిన్నమనేని నరసింహారావు, ఊబా నాగరాజు, గంటా ప్రదీప్, పొట్లూరి స్వామి, అడుసుమిల్లి కృష్ణయ్య, సూరపనేని సురేష్, దారం శ్రీను, సన్నాల సుబ్బారావు, కూచిపూడి అజిత్, పమిడి నాగరాజు, ఇమ్మడి వినయ్, బోనం శ్రీను, వేములపల్లి సుధాకర్‌రావు, మానేపల్లి ఏసు, మరడాని శ్రీను, నున్న మునీంద్రరావు, పర్వతనేని పూర్ణచంద్రరావు, రాజవరపు నాగరాజు, బోయిన నాగశ్రీనివాస్, పెద్దబోయిన సాంబశివరావు, దాసం చిన్నరాంబాబు, ఆత్మకూరు వెంకటరమణ, చింత కమలయ్య, నల్లిబోయిన అనిల్‌కుమార్, ఢీకొల్లు దాసు, ఇంటూరి రాజేశ్వరరావు, పెద్దిరెడ్డి ప్రసాదు, కోట అనిల్, మద్దుకూరి రాంప్రసాద్, కూరాకుల రాజేష్, రాజేంద్ర, కొప్పాక శివప్రసాద్, భీమవరపు పార్వతి, యలమంచిలి సుష్మ, బొర్రా శాంతి, పిన్నమనేని పద్మావతి, కాకరాల శోభారాణి, పర్వతనేని పద్మ, బొర్రా నాగరాణి, తదితరులు పాల్గొన్నారు.

## బాయ్ బాయ్ వైసిపి : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి.): బాయ్ బాయ్ వైసిపి ప్రజలు అంటున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర డాక్టర్ల ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు అన్నారు. నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా గురువారం రిలే నిరాహార దీక్షలో కూర్చున్న 5వ క్లస్టర్ ఇంచార్జ్ మరియు నాయకులకు తన సంఘీభావాన్ని తెలియజేసిన - డాక్టర్ కడియాల. ఈ సందర్భంగా డాక్టర్. కడియాల మాట్లాడుతూ.అభివృద్ధి, ఉద్యోగం, సంక్షేమ కల్పన, పరిశ్రమంలో ఏర్పాటు చేయటమే లక్ష్యం అని చెప్పే వ్యక్తి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుతో జైలులో ఉన్నారు అని అన్నారు.అధికార దాహం ధన దాహం హత్యలు లూటీలు కూలగొట్టటాలు అనే పందాలు నడుస్తున్నటువంటి వాడు తాడేపల్లి కొంపలో చెలరేగిపోతున్నాడు దీనికి అంతం త్వరలోనే ఉంది అది వైసీపీ నాయకులు కార్యకర్తలు చెప్పుకుంటున్నారు. వైసిపి వ్యూహకర్త కూడా ఈ మాటలు చెప్పి సర్దుకొని వెళ్ళిపోయాడు. ఇప్పుడు వీళ్ళ కన్ను లోకేష్ పై పడింది అదే జరిగితే వీళ్ళకి ఉన్న కొద్దిపాటి అవకాశాన్ని కూడా కోల్పోతారు గెలిచే ఒకటో రెండో సీట్లు కూడా పోతాయి ముఖ్యంగా పులివెందులలో కూడా ఓడిపోతారు .అతి త్వరలో వీళ్ళు ఇంటికి పోవడం ఖాయం మన నాయకుడు బయటకు రావడం ఖాయం ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెంట్రల్లో 2,265 మందికి ఐదో విడత వాహనమిత్ర లబ్ధి: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : దేశంలో ఎక్కడా లేని విధంగా సొంత వాహనం ఉన్న ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు ఏటా రూ. 10 వేల ఆర్థిక సాయం అందిస్తోన్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. నియోజకవర్గంలో ఐదో విడత ద్వారా 2,265 మందికి 2 కోట్ల 26 లక్షల 50 వేల రూపాయల నిధులు వారివారి వ్యక్తిగత ఖాతాలలో శుక్రవారం జమ చేయనున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. గత ఏడాది కంటే ఈసారి ఎక్కువ మంది లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందనున్నట్లు వెల్లడించారు. గత తెలుగుదేశం ప్రభుత్వం ఆటో డ్రైవర్లను కనీసం పట్టించుకోకపోగా పన్నులు, ఛలానాల రూపంలో వారి నడ్డి విరిచిందని గుర్తుచేశారు. అటువంటి ఆటో, ట్యాక్సీ డ్రైవర్ల కష్టాలు, బాధలు స్వయంగా పాదయాత్ర ద్వారా గమనించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి వారిని ఆదుకునేందుకు వైఎస్సార్ వాహనమిత్ర పథకాన్ని రూపొందించారని వెల్లడించారు. 2018 మే 14న ఏలూరులో తనను కలిసిన ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే పథకానికి శ్రీకారం చుట్టారని మల్లాది విష్ణు అన్నారు. ఈ పథకం ద్వారా నియోజకవర్గంలో 2019%--%20 ఏడాదిలో 1,835 మందికి రూ. 1.83 కోట్లు., 2020%--%21 ఏడాదిలో 1,816 మందికి రూ.1.81 కోట్లు., 2021-22 లో 1,815 మందికి రూ. 1.81 కోట్లు., 2022-23 లో 1,825 మందికి రూ.1.82 కోట్ల మేర లబ్ధి చేకూరిందన్నారు. మొత్తంగా ఈ ఐదేళ్లలో దాదాపు రూ. 10 కోట్ల ఆర్థిక సాయాన్ని నియోజకవర్గంలో అందించినట్లు తెలిపారు. లబ్ధిదారులు ఈ సాయాన్ని వినియోగించుకుని.. తమ వాహనాలను ఎప్పుడూ కండిషన్ లో ఉంచుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే నగరంలో శుక్రవారం జరగనున్న ముఖ్యమంత్రి సభను జయప్రదం చేయవలసినదిగా పిలుపునిచ్చారు.

## భక్తిశ్రద్ధలతో ఈద్ మీలాద్ ఉన్ నబి



గుడివాడ : ముస్లిం సోదరులకు పవిత్రమైన మిలాద్ ఉన్ నబి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని మియాఖాన్ (పెద్ద మజీద్) కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం ర్యాలీ నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్తను గౌరవిస్తు చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. మత గురువులు మాట్లాడుతూ సర్వ ప్రాణకోటి సంరక్షణకు మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజును ప్రపంచంలోని ముస్లిం సోదరులు ఈద్ మీలాద్ ఉన్ నబి వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకుంటారన్నారు. వేడుకల్లో భాగంగా కుల మతాలకతీతంగా ఎక్కడికక్కడ అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ర్యాలీలో మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి వలి, వైసిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, మత గురువులు మహమ్మద్ అక్బర్, కమిటీ సభ్యులు కరీముల్లా ,షాహిద్, సాలేహా, మియా ఖాన్ జమాత్ సభ్యులు పాల్గొన్నారు.

## పెన్సిలయ్య మృతదేహానికి క్లస్టరీ ఇంచార్జ్ మోహన్ మురళి నివాళులు



ప్రజా పాలన న్యూస్ .వెదురుకుప్పం మండలం దేవరగుడిపల్లి జన్మభమి కమిటీ మాజీ మెంబర్ చొక్కా పెన్సిలయ్య(33) అనారోగ్యం కారణముగా చెన్నై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. గురువారం దేవరగుడిపల్లిలో పెంచులయ్య మృతిదేహానికి నివాళులర్పిస్తున్న వెదురుకుప్పం మండలం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ మోహన్ మురళి, మండల క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు చొక్కా మహేష్ తదితరులు నివాళులర్పించారు. అదేవిధంగా తల్లిదండ్రులకు తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందని మోహన్ మురళి భరోసా ఇచ్చారు. మీ కుటుంబానికి ఇటువంటి సమస్యలు వచ్చినా నా దృష్టికి తీసుకు రండి పరిష్కరిస్తారని కుటుంబం తెలియజేశారు.

## 21 కేజీల లడ్డూను ప్రసాద వితరణ నిమిత్తం ఇచ్చిన బాలాజీ స్వీట్ బేకరి




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 28:విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం 24 కాలనీలో శ్రీ సిద్దేశ్వర సేవా సంఘం యూత్ శ్రీ వరసిద్ధి వినాయక మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న కారణంగా ఆనందపురం శ్రీ బాలాజీ స్వీట్ అండ్ బేకరీ వారు స్వామి వారి ప్రసాదం నిమిత్తం 21 కేజీల లడ్డుని ధన సాయం చేశారు ఆధ్యాత్మిక దైవచింతనగలో భాగంగా తరచూ ఏ కార్యక్రమమైనా ఏ పండగ అయినా తమకు తోచిన విధంగా పలువురికి సాయం చేయడంలో మా బాలాజీ బేకరీ ఎప్పుడు ముందుంటుందని వెల్లడిస్తూ ఈ కార్యక్రమంలో 24 కాలనీ యూత్ సిద్దేశ్వర సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా రమణయ్య పేట బాల వినాయకుడి నిమజ్జనం




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం రమణయ్యపేటలో దొడ్డి ముసలయ్య ఇంటి సమీపంలో నెలకొల్పిన బాల వినాయకుడి నిమజ్జనం కార్యక్రమం కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించి రమణయ్యపేట పురవీధుల్లో తీన్మార్ డప్పులతో,డాన్స్ బేబీ డాన్సులతో,వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో భారీ ఊరేగింపుగా తీసికెళ్లి ఉప్పాడ సముద్ర తీరంలో నిమజ్జనం చేశారు.కమిటీ సభ్యులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుడిని ఏర్పాటు చేశామన్నారు.బాల వినాయకుడి కృపాకటాక్షాలతో,గ్రామ ప్రజల సహాయ సహకారాలతో ప్రతి కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దొడ్డి సత్తిబాబు,దొడ్డి శివాజీ,తుమ్మల సుబ్బు,ఆళ్ల వెంకన్నబాబు,ఆడారి లోవబాబు,దాడి రమణబాబు,దాడి ప్రకాష్,దొడ్డి శివ మద్దాల శివ,కర్రి లోవబాబు,రాపేటి రమేష్,దొడ్డి శ్రీను,స్వామి,చిట్టినీడి ఏసుబాబు,సింగులూరి చిన్ని,ఈగల నాగేశ్వరరావు,ఇసరపు రాంబాబు,దొడ్డి పద్మ,దొడ్డి ప్రసన్న,తుమ్మల దుర్గ,దొడ్డి దేవి,కర్రి దుర్గ,ఆడారి ఉమ,దొడ్డి రాము,చిట్టినీడి అమ్మాజీ,ఈగల కృష్ణవేణి,బాల వినాయక యూత్ సభ్యులు కార్తీక్, అశోక్,సాయి,పవన్,తేజ, మంజు,రాజీ,లావణ్య,అమ్ము,మహి పాల్గొన్నారు.

## శ్రీ విగ్నేశ్వరస్వామి వారి దేవస్థాన ఉత్సవ లడ్డు 54 వేలు



గుడివాడ : స్థానిక మెయిన్ రోడ్డులో వేంచేసి యున్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో గణపతి నవరాత్రి మహోత్సవాల ఉత్సవ లడ్డు వేలం పాటను దేవస్థాన కాలక్షేప మండపంలో గురువారం నిర్వహించారు. దేవదాయశాఖ అధికారుల సమక్షంలో నిర్వహించిన వేలం పాటలో ఎమ్మెల్యే కొడాలి నాని మిత్రులు వల్లూరుపల్లి సుధాకర్, కొల్లి విజయ్‌లు 54వేల హెచ్చు పాటకు లడ్డును దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో ప్రసాద్, సహాయకులు శ్రీనివాసరావు, ధర్మకర్తల కమిటీ చైర్మన్ గంటా చంద్రశేఖర్, మండలి హనుమంతరావు, చందురి శేఖర్, గిరిబాబాయ్, జ్యోతుల మణికంఠ, తదితరలు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

శుక్రవారం 29, సెప్టెంబరు 2023

# భవితలేని యువత

సమర్థ శిక్షణతో యువతలో నైపుణ్యం పెంచి సరైన మార్గనిర్దేశం చేయడం ద్వారా రాష్ట్ర ఉత్పాదకతను గణనీయంగా పెంచుకోవచ్చనే ఉద్దేశ్యంతో 7 మిషన్‌లలో భాగంగా స్కిల్ డెవలప్‌మెంట్ మిషన్ టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. యువతకు శిక్షణ ఇచ్చి సుశిక్షుతులైన సైనికులుగా మార్చి వారు మెరుగైన ఉద్యోగాలు సాధించాలని ఆలోచించి స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేసి యువతకు, వారి భవిష్యత్తుకు మెరుగైన బాటలు వేశారు చంద్రబాబు. కానీ, జగన్‌రెడ్డి యువత జీవితాలు ఏమైపోయినా ఫర్వాలేదు తనకు మాత్రం కక్ష సాధింపు, ప్రతీకారం సాధించడమే ధ్యేయంలా వ్యవహరిస్తున్నారు. అందులో భాగంగానే చంద్రబాబు నాయుడుపై తప్పుడు కేసు పెట్టి, అక్రమంగా అరెస్టు చేసి స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలను నిర్వీర్యం చేస్తున్నారు. యువతకు ఈ రకమైన శిక్షణ కల్పించి వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి కర్నాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు, అనేక సంస్థలు, విశ్వవిద్యాలయాలు పెద్ద ఎత్తున సీమెన్స్‌తో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. వారు కూడా అవినీతికి పాల్పడినట్టేనా?మార్చి 22, 2016న సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ (సీఐటీడీ) ఇచ్చిన వాల్యుయేషన్ రిపోర్ట్ పరిశీలిస్తే శిక్షణా కేంద్రాల్లో ఎలాంటి పరికరాలు, ఎటువంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉందో సీఐడీ వారికి కనిపిస్తుంది. సీమెన్స్ సంస్థ అందించిన సాఫ్ట్‌వేర్ వాల్యుయేషన్ వివరాలకు సంబంధించిన వాల్యుయేషన్ అంతా బోగస్ అన్నట్టు వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారు. యువతకు పనికొచ్చే ప్రాజెక్టుల వాల్యుయేషన్ వైసీపీ నాయకులకు, జగన్‌రెడ్డికి ఏం తెలుస్తాయి. అవినీతి దోపిడీ వాల్యుయేషన్లు అయితే వారికి తెలుస్తుంది. అమెరికాలో ప్రముఖ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న సుబ్బారావుని, రాష్ట్రానికి తీసుకొచ్చి ఐటీ పరిజ్ఞానం ఉమ్మడి ఏపీ యువతకు అందించాలని చంద్రబాబు కోరారు. అదే సుబ్బారావుని ముఖ్యమంత్రి అయ్యాక రాజశేఖర్ రెడ్డి కూడా కొనసాగించారు. ఉమ్మడి రాష్ట్ర ఐటీ విభాగం సీఐవో, ఈవోగా, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ గవర్నెన్స్ ప్రెసిడెంట్‌గా, చీఫ్ మినిస్టర్ ప్రత్యేక కార్యదర్శిగా సుబ్బారావుకి మూడు పదవులు ఇచ్చి మరీ రాజశేఖర్ రెడ్డి తన ప్రభుత్వంలో కొనసాగేలా చేశారు. అలాంటి వ్యక్తి జగన్‌రెడ్డి ప్రభుత్వానికి తప్పుడు మనిషిగా కనిపిస్తున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల్లో 2,77,000 మంది ట్రైనింగ్‌కు దరఖాస్తు చేసుకోగా 2 లక్షల 13 వేల మందికి శిక్షణ ఇచ్చారు. 75 వేల మందికి ఉద్యోగాలొచ్చాయి. నెలకొల్పిన సెంటర్లు, అందులో ఎక్విప్‌మెంట్లు, శిక్షణా తరగతులు, గత ఆరేళ్లుగా ఫలితాలు ఇస్తున్నాయి. దీనిని కుంభకోణమని ఎలా అంటారు. చంద్రబాబు పాలనా చర్యల వల్ల స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలతో ఐటీ రంగంలోనే కాదు ఆటోమొబైల్, ఏరోస్పేస్, ఔషధ రంగాల్లో కూడా యువకులు నైపుణ్యాలను పెంపొందించుకున్నారు. ఇంటర్, పాలిటెక్నిక్ చదివిన విద్యార్థులు కూడా తమ కాళ్ల మీద తాము నిలబడేలా చేశారు. 2016లో రాష్ట్రవ్యాప్తంగా 43 స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ప్రారంభించారు. 2019లో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్‌కు కేంద్ర ప్రభుత్వం జాతీయ అవార్డు ఇచ్చింది. ముఖ్యమంత్రి హోదాలో జగన్ ఆ అవార్డు కూడా తీసుకున్నారు.టీడీపీ పాలనలో పరిశ్రమల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 10 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడమే కాక రూ.15 లక్షల కోట్ల పెట్టుబడులతో 34 లక్షల మంది యువతకు ఉపాధి, ఉద్యోగాలకు ప్రణాళికలు సిద్ధం చేసింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్తగా రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకురాకపోగా ?కమీషన్ల కోసం ఉన్న కంపెనీలను తరిమేసి 34 లక్షల మంది యువత భవిష్యత్‌ను నాశనం చేసింది. వైసీపీ ప్రభుత్వమే అభినందన పత్రాలు ఇస్తుంది... ఈ ప్రభుత్వ హయాంలోనే దాదాపు 40 కాలేజీల వారు తమ క్యాంపస్‌లలో సీమెన్స్ నైపుణ్య శిక్షణా కేంద్రాలు అద్భుతంగా పనిచేస్తున్నాయని లేఖలు ఇచ్చారు. అన్నిరకాల పరికరాలు అందినట్టు స్టాక్ రిజిస్టర్లలో సంతకాలు పెట్టి ఇచ్చారు. ఇదంతా పక్కనపెట్టి, అవినీతి జరిగిందని జగన్ సర్కార్ దుష్ప్రచారం చేస్తోంది. విద్యార్థి, యువతకు చంద్రబాబు అన్ని విధాలా అండగా నిలిస్తే.. జగన్‌రెడ్డి మాత్రం తన అవినీతి, అరాచక పాలనతో వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేసి యువత భవిష్యత్‌ని ప్రశ్నార్థకం చేశారు.

# మతోన్మాదంపై పోరాటానికి భగత్‌సింగ్ జీవితం మార్గదర్శకం



"భారతదేశ పరిస్థితి నేడు దయనీయంగా మారింది. ఒక మతం వారు ఇతర మతం వారిని బద్ధ శత్రువులుగా చూస్తున్నారు. నేడు దేశ భవిష్యత్తు చీకటిగా కనిపిస్తోంది. ఈ మత రాజకీయాలు భారతదేశాన్ని దెబ్బతీశాయి. ప్రపంచ వేదికపై భారతదేశానికి సిగ్గుచేటుగా పరిణమించాయి. సామాన్య ప్రజలపై సాగుతున్న దారుణాల నుండి రాజకీయ ప్రయోజనాలను పొందేందుకే నాయకులు ప్రయత్నిస్తున్నారు." నేటి దేశ పరిస్థితిని వర్ణించడానికి సరిపోయే మాటలివి. అయితే ఈ మాటలు ఇప్పటివి కావు. నేటికి 96 సంవత్సరాల క్రితం 1927లో.. పంజాబ్ నుండి వెలువడే 'కీర్తి' అనే పత్రికలో ప్రచురించబడిన ''మత ఘర్షణలు, వాటి నివారణ" వ్యాసం లోని మాటలివి. ఆ వ్యాస రచయిత పేరు షహీద్ భగత్‌సింగ్! విప్లవ వీరుడిగా.. చిరుప్రాయంలోనే దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికంబమెక్కిన త్యాగధనుడు. ఆ నాడే మతోన్మాద రాజకీయాలను పూర్తిగా వ్యతిరేకించాడన్న వాస్తవం నేడు చాలా మందికి తెలియదు.బ్రిటిష్ సామ్రాజ్యవాద దాస్య శృంఖలాల నుండి భారత దేశాన్ని విముక్తం చేయడానికి 23 ఏళ్ల చిరు ప్రాయంలోనే ప్రాణార్పణ గావించిన అమరవీరుడు షహీద్ భగత్‌సింగ్. 1931, మార్చి 23న నాటి బ్రిటిష్ పాలకులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లను లాహోర్ జైలులో ఉరితీశారు. పరాయి పాలకులను దేశం నుండి తరిమికొట్టాలనే ఆకాంక్షతోనే ఆగి పోకుండా.. స్వతంత్ర భారతదేశంలో ఎలాంటి విధానాలు అవలంబిస్తే ప్రజలకు మేలు కలుగుతుందనే విషయంలోనూ సమగ్ర దృక్పథం కలిగిన కొద్దిమంది స్వాతంత్ర్య ఉద్యమకారుల్లో భగత్‌సింగ్ ఒకడు. ఆయన 28 సెప్టెంబర్, 1907న నేటి పాకిస్థాన్ లోని ఫైసలాబాద్ జిల్లా, బంగా గ్రామంలో జన్మించాడు. యుక్త వయస్సులోనే స్వాతంత్ర్యోద్యమం పట్ల ఆకర్షితుడయ్యాడు. 'పంజాబ్ కేసరి' లాలా లజపతిరారు నాయకత్వంలో నాడు ఉధృతంగా కొనసాగుతున్న విప్లవకర ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నాడు. నాటి యువతను ఉత్తేజపరిచిన నౌజవాన్ భారత్ సభ, హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ అసోసియేషన్ కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించాడు. 1928లో సైమన్ కమిషన్ రాకను నిరసిస్తూ లాలా లజపతిరారు నాయకత్వంలో పెద్దయెత్తున ధర్నాలు, హర్తాళ్లూ కొనసాగాయి. లాహోరులో జరిగిన నిరసన ప్రదర్శనపై విరుచుకుపడిన బ్రిటిష్ పోలీసులు లజపతిరారును లాఠీలతో తీవ్రంగా గాయపరిచారు. నవంబర్ 17న ఆయన ఆస్పత్రిలో కన్నుమూశాడు. లాలాజీ మరణానికి కారకుడైన బ్రిటిష్ పోలీసు అధికారి స్కాట్‌ను చంపాలనుకున్న భగత్‌సింగ్ మిత్రబృందం సాండర్స్‌ను చంపారు. దేశ ప్రజల్లో విప్లవ భావాలు మరింతగా ప్రచారం చేయాలనే ఉద్దేశంతో.. 1929 ఏప్రిల్ 8న భగత్‌సింగ్, బటుకేశ్వరదత్తులు ఢిల్లీ లెజిస్లేటివ్ అసెంబ్లీలో బాంబులు పేల్చారు. ప్రాణనష్టం జరగని రీతిలో బాంబులు వేసి, నినాదాలిస్తూ, కరపత్రాలు పంచుతూ అక్కడే నిల్చుండి అరెస్టయ్యారు. అసెంబ్లీపై బాంబు దాడి కేసుతో పాటు, సాండర్స్ హత్యకేసును తిరగదోడిన బ్రిటిష్ ప్రభుత్వం భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లకు ఉరిశిక్ష వేసింది.గాంధేయ మార్గానికి భిన్నంగా విప్లవ కార్యాచరణ ద్వారా దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది వీరపుత్రులు ఉద్యమించారు. స్వాతంత్ర్య పోరాట చరిత్రలో వీరు నెరపిన పోరాటం కూడా సముజ్వల ఘట్టంగా నిలిచిపోయింది. ఈ తరహా విప్లవ వీరుల్లో షహీద్ భగత్‌సింగ్‌ది విశిష్టస్థానం. దేశానికి రాజకీయ స్వాతంత్ర్యం సాధించడంతోనే ఆగిపోకుండా, స్వతంత్ర భారతానికి ఆర్థిక స్వాతంత్ర్యం కూడా సిద్ధించాలని, సామాన్యుడి సంక్షేమం సాకారం కావాలంటే దేశం సామ్యవాద పంథాను అనుసరించాలనే దృక్పథంతో ఉద్యమించిన వీరుడు భగత్‌సింగ్. పద్దెనిమిదేళ్ల చిరుప్రాయానికే వివిధ రాజకీయ విధానాలకు సంబంధించిన అధ్యయనంలో భగత్ మునిగిపోయాడు. సింక్లేర్, విక్టర్ హ్యూగో, దాస్తోవస్కీ, బుకారిన్, మార్క్స్, లెనిన్ రచనలను విస్తారంగా చదివాడు. ఈ విస్తృత అధ్యయనం వెలుగులో.. ప్రజాస్వామ్యం, హేతువాదం, సామ్యవాద వ్యవస్థ సాధన కోసం తన రాజకీయ కార్యాచరణ కొనసాగాలని నిర్దేశించుకున్నాడు. 'ఒక మనిషిని మరొక మనిషి, ఒక జాతిని వేరొక జాతి.. పీడించే సాంఘిక ధర్మాని'కి ముగింపు పలకడమే తన రాజకీయ లక్ష్యంగా భగత్‌సింగ్ ప్రకటించాడు. తెల్లోడిని తరిమికొట్టి నల్లోడికి అధికారం కట్టబెట్టడమే, స్వాతంత్ర్య పోరాట ఉద్దేశం కాదని భగత్‌సింగ్ తెగేసి చెప్పాడు. అన్ని రకాల పీడనలకు అంతం పలికినప్పుడే భరతమాతకు నిజమైన స్వేచ్ఛ లభిస్తుందని గాఢంగా విశ్వసించాడు. నాడు భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, రాంప్రసాద్ బిస్మిల్ మొదలగు విప్లవకారుల వేదికగా హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్ కొనసాగేది. భగత్‌సింగ్ చొరవతో సంస్థ పేరు హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ అసోసియేషన్‌గా మారింది. 'వందేమాతరం' నాటివరకు విప్లవకారుల రణన్నినాదంగా ఉండేది. భగత్‌సింగ్ రాకతో 'ఇంక్విలాబ్ జిందాబాద్' తోడైంది. భవిష్యత్తు భారతం ఎలా ఉండాలనే అంశంపై స్పష్టమైన దృక్పథం గల విప్లవకారుడు భగత్‌సింగ్. పల్లెల్లోని రైతులను, ఫ్యాక్టరీల్లోని కార్మికులను చైతన్య పరచినప్పుడే దేశంలో సమ సమాజం సిద్ధిస్తుందని కలలు కన్నాడు. దోపిడీ వ్యవస్థలన్నీ సమూలంగా అంతమయ్యే వరకు స్వాతంత్ర్య పోరాటం కొనసాగాల్సిందేనని ఆయన తన సహచరులకు చెబుతుండేవాడు.భగత్‌సింగ్ ప్రాపంచిక దృక్పథంలో హేతువాదం కీలకాంశంగా నిలిచింది. మతం, మానవ పరిణామం, సమాజ పరిణామం మొదలగు అంశాలను భగత్ శాస్త్రీయంగా విశ్లేషించేవాడు. అన్ని రకాల మూఢాచారాలను తీవ్రంగా నిరసించేవాడు. సమాజంలోని ప్రతీ అంశాన్ని హేతుబద్ధ ఆలోచనా సరళితో విశ్లేషించి అవగతం చేసుకోవాలని యువతకు బోధించే వాడు. స్వాతంత్ర్య సముపార్జన కోసం మిలిటెంట్‌గా ఉద్యమిస్తున్న తరుణంలోనే ప్రజల పోరాట శక్తిని బలహీనపరిచే మత రాజకీయాల దుష్ట స్వభావాన్ని భగత్‌సింగ్ స్పష్టంగా గుర్తించగలిగాడు.మత రాజకీయాలను పూర్తిగా వ్యతిరేకిం చాలని తమ సంస్థ సభ్యులకు నిర్దేశించేవాడు. భగత్‌సింగ్ స్థాపించిన యువజన సంఘం 'నౌ జవాన్ భారత్ సభ'లో మతోన్మాద భావజాల మున్నవారికి ప్రవేశం నిషిద్ధం. మతాన్ని రాజకీయాల నుండి దూరంగా ఉంచాలని, ప్రజల్లో మత సామరస్యం పెంపొందించేలా సభ్యులు కృషి చేయాలని సంఘం నియమావళిలో పొందుపర్చారు. తాము ఎంతగానో ఆరాధించిన లజపతిరారు.. ఒక దశలో మత రాజకీయాలకు పాల్పడినప్పుడు భగత్‌సింగ్...తమ గురువునే ఎదిరించాడు.సహాయ నిరాకరణ ఉద్యమం ఉపసంహరణ తర్వాత లజపతిరారు క్రమంగా మతవాద రాజకీయాల వైపు మరలాడు. 1924 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన పోటీ చేసినప్పుడు తమ గురువును, ఆయన మత రాజ కీయాలనూ ఓడించాలంటూ భగత్‌సింగ్, అతని సహచరులు ప్రచారం చేశారు. లాలా లజపత్ రారు అవకాశవాద వైఖరిని ఎండగడుతూ "దారి తప్పిన నాయకుడు" పేరుతో ఒక కరపత్రం విడుదల చేసారు. పత్రికల వాళ్లు ప్రశ్నించినపుడు.. ''కానీయనివ్వండి, వారెవ్వరో కాదు.. మేరే నాలాయక్ బేటేహీ హై!'' అని సమాధానమిచ్చాడట లజపతిరారు. మత రాజకీయాలను భగత్‌సింగ్ ఎంత తీవ్రంగా వ్యతిరేకించాడో.. ఈ సంఘటన రుజువు చేస్తుంది.పైన ఉదహరించిన 'కీర్తి' పత్రిక వ్యాసంలోనే.. "ప్రజల మధ్య అనవసర గొడవలు నిరోధించడానికి.. ప్రజల్లో శ్రామిక వర్గ ఐక్యతను, అసలు సమస్యలపై ఉద్యమించే చైతన్యాన్ని పెంపొందించడం చాలా అవసరం" అని భగత్‌సింగ్ స్పష్టీకరించాడు. వలసవాద సంకెళ్లను ఛేదించడం కోసం మతం, కులం మొదలైన విభజనలకు అతీతంగా ప్రజల ఐక్యతను సాధించాలి. కలకత్తా నగరంలో మత ఘర్షణలను అడ్డుకోవడానికి.. హిందూ, ముస్లిం వర్గాల కార్మికులు చేతులు కలిపి, మతోన్మాదులను ఐక్యంగా ఎదుర్కొన్న వైనాన్ని ఉదహరించిన ఆయన.. సామాజిక విభజనలను అధిగమించిన శ్రామికవర్గ చైతన్యం తోనే ప్రజల ఐక్యత సాధ్యమని ఆయన తేల్చిచెప్పాడు. గదర్ వీరులు మతాన్ని రాజకీయాల నుండి వేరు చేసి, మతాన్ని వ్యక్తిగత అంశంగా పరిగణించారని.. మతోన్మాద ప్రమాదాన్ని నిలువరించడానికి ఇదే సమర్థవంతమైన పరిష్కారమని భగత్‌సింగ్ పేర్కొన్నాడు. "వలసవాదం లాగా మతతత్వం సైతం దేశ ప్రజలకు పెద్ద శత్రువు" అంటూ తన సహచరులకు చెబుతుండేవాడు. కానీ నేడు దేశంలో ప్రజల ఐక్యతను చీల్చే మతోన్మాద రాజకీయాలు విశృంఖలంగా కొనసాగుతున్నాయి. కోట్లాది మంది సామాన్య ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసిన పాలకులు కొద్దిమంది పెట్టుబడిదారుల సేవలో తరిస్తున్నారు. వీటిని చూస్తుంటే షహీద్ భగత్‌సింగ్ కలలుగన్న సమసమాజం ఈ దేశంలో ఇంకా అందనంత దూరంలోనే ఉండిపోయిందని అర్థమవుతోంది. స్వాతంత్ర్య సమర వీరులు కలలుగన్న సమ సమాజాన్ని నిర్మించడానికి.. షహీద్ భగత్‌సింగ్ తాత్విక చింతనను, ఆయన ఆశయాలను కొనసాగించడమే సరైన పరిష్కారం.

# తెగదెంపుల రాజకీయం

భారతీయ జనతాపార్టీతో తెగదెంపులు చేసుకుంటున్నట్టు, నేషనల్ డెమోక్రాటిక్ అలయెన్స్ నుంచి వైదొలుగుతున్నట్టు అన్నాడీఎంకె అధికారికంగా ప్రకటించింది. సోమవారం చెన్నైలోని పార్టీ కార్యాలయంలో తమ ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా శాఖల అధ్యక్షులతో సహా అందరూ హాజరైన విస్తృత సమావేశంలో, ఈ తీర్మానాన్ని పార్టీ ఏకకంఠంతో ఆమోదించింది. ప్రకటన వెలువడగానే పార్టీ కార్యకర్తలంతా టపాసులు పేల్చి, డాన్సులు చేసి సంబరాలు చేసుకున్నారట. జూలై 17, 18 తేదీల్లో కాంగ్రెస్ తన 26 మిత్రపక్షాలతో బెంగుళూరులో సమావేశమవుతున్నప్పుడు, దానికి పోటీగా దేశరాజధానిలో 38 ఎన్డీయే మిత్రపక్షాలతో బీజేపీ జరిపిన భేటీలో అన్నాడీఎంకె పాల్గొంది. ముందువరుసలో ప్రధాని నరేంద్రమోదీ, ఆయనకు కుడివైపున బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఎడమవైపున ఎడప్పాడి పళనిస్వామి మాత్రమే ఉంటూ, మిగతాపార్టీల అధినేతలంతా వెనుకగా నిలబడి ఉన్న ఆ దృశ్యం మరిచిపోగలిగేదికాదు. రెండు నెలల్లోనే అంతసాన్నిహిత్యమూ కరిగిపోయి, ఏకంగా చెదిరిపోవడం కచ్చితంగా ఆశ్చర్యం కలిగించేదే.అసలు విలన్ బీజేపీ తమిళనాడు శాఖ అధ్యక్షుడేనని అన్నాడీఎంకె అంటోంది. అన్నాదురై, జయలలిత సహా ఎవరినీ విడిచిపెట్టకుండా అన్నామలై చేస్తున్న వివాదాస్పద వ్యాఖ్యలు తమను ఈ నిర్ణయానికి పురిగొల్పినట్టు పార్టీ నేతలు చెబుతున్నారు. అన్నామలైకి ముకుతాడువేయమని, ఆయన స్థానంలో మరొకరిని నియమించమని పళనిపార్టీ నాయకులంతా కోరితే, అన్నామలై కారణంగానే తమిళనాడులో బీజేపీ బలపడిందని, మార్చేది లేదని బీజేపీ అధిష్ఠానం తేల్చేసిందట. పదవిలోకి వచ్చినప్పటినుంచీ అన్నామలై అదేరీతిన మాట్లాడుతున్నప్పటికీ, ఇంతకాలమూ భరిస్తూ వచ్చిన అన్నాడీఎంకె సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ నిర్ణయం తీసుకుంది. బీజేపీని, దాని సిద్ధాంతాన్ని, విధానాలను, అధినాయకులను పల్లెత్తుమాట అనకుండా, దశాబ్దాల చరిత్ర ఉన్న ఓ ప్రాంతీయ పార్టీ ఒక చిన్నస్థాయి వ్యక్తిని దుష్టశక్తిగా చిత్రీకరిస్తూ కూటమినుంచి వైదొలగడం విచిత్రమైన విషయమే. తమిళనాడులో ఏమి జరుగుతోందో, తమ రాష్ట్రశాఖ అధ్యక్షుడు ఏ విధంగా వ్యవహరిస్తున్నారో బీజేపీ పెద్దలకు తెలియకుండా ఉండదు. వారి ప్రోత్సాహం లేకుండా అన్నామలై అంత దూకుడు ప్రదర్శించేవారు కాదు. అలిగి అన్నాడీఎంకే పోయినపక్షంలో మరింత ప్రయోజనం ఉంటుందని, తృతీయశక్తిగా ఇంకా బలపడవచ్చునని బీజేపీ పెద్దలూ భావించివుండవచ్చు. కానీ, జయలలిత కాలంలో 45 శాతం ఓటు వాటా ఉన్న అన్నాడీఎంకె ప్రస్తుత పరిస్థితి పూర్తిగా వేరు.

# మండుతూనే ఉంది!

పరిస్థితిలో మర్పువచ్చింది, శాంతిభద్రతలు మెరుగుపడుతున్నాయి అంటూ ఐదునెలలపాటు ఇంటర్నెట్‌పై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసిన మణిపూర్ ప్రభుత్వం, కేవలం నలభై ఎనిమిదిగంటల్లో దానిని తిరిగి విధించింది. క్షేత్రస్థాయి ఉద్రిక్తతలు, పరిస్థితులమీద రాష్ట్ర పాలకులకు నిజంగా అవగాహనలేదా లేక అంతా ప్రశాంతం అంటూ మరోమారు మభ్యపెట్టేందుకు ప్రయత్నించారా?. కశ్మీర్ తరువాత అత్యధికకాలం ఇంటర్నెట్‌మీద నిషేధం విధించిన రికార్డు ప్రస్తుతానికి ఈ రాష్ట్రానిదే. మే 3వతేదీన కుకీల ర్యాలీ ఆధారంగా హింస రేగడంతో, తప్పుడు సమాచారవ్యాప్తితో శాంతిభద్రతలను నియంత్రించడం సాధ్యం కావడం లేదంటూ ప్రభుత్వం ఈ నిషేధాన్ని విధించింది. కానీ, దాని అసలు లక్ష్యం రాష్ట్రంలో కొనసాగుతున్న మారణకాండ మిగతా ప్రపంచానికి తెలియనివ్వకుండా నిరోధించడమేనని అనంతర పరిణామాలు రుజువుచేశాయి. అంతేకాదు, అధికారిక సమాచారం లేకపోవడం పుకార్ల వ్యాప్తికి మరింత దోహదం చేసింది. ఇప్పుడు, జూలై నుంచి కనిపించకుండాపోయిన ఇద్దరు మీతీ యువకుల మృతదేహాలు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం కావడంతో నిరసనలు, విధ్వంసం రేగాయి. ప్రభుత్వం ఇంటర్నెట్ నిషేధంతో పాటు, విద్యాసంస్థలు మూసేసింది,

ఇంఫాల్ లోయలోని కొన్ని ప్రాంతాలు మినహా యావత్ రాష్ట్రాన్ని కల్లోలిత ప్రాంతంగా ప్రకటించి, సాయుధదళాల ప్రత్యేకాధికారాల చట్టం అమలును మరో ఆరునెలల పాటు పొడిగించింది. బీరేన్‌సింగ్ ప్రభుత్వాన్ని ఇప్పటికైనా రద్దుచేస్తారా, నూటయాభై రోజులుగా ఆ రాష్ట్రం మండుతున్నా అక్కడ కాలూనని ప్రధాని నరేంద్రమోదీ ఒకసారి వెళ్లి కాస్తంత ఓదార్చివస్తారా? అని కాంగ్రెస్ పార్టీ అడుగుతోంది.నెలల తరబడి ఏమాత్రం మార్పుసాధించని, పరోక్షంగా పరిస్థితులకు ప్రధానకారకుడు అయిన బీరేన్ సింగ్ కేంద్రపాలకులు కేవలం తమ రాజకీయ ప్రయోజనాలకోసం కాపాడుకొస్తున్నారు. ముఖ్యమంత్రిగా అందరివాడు కావాల్సిన ఆయన మీతీల పక్షం వహిస్తున్నందున కుకీలు ప్రభుత్వ వ్యవస్థలనే విశ్వసించడం మానేశారు. పోలీసులు, ప్రభుత్వయంత్రాంగం కుకీల నమ్మకాన్ని కోల్పోయాయి. అలాగే, అసోం రైఫిల్స్ వంటివి కుకీలపక్షాన నిలుస్తున్నాయంటూ మీతీలు వాటితో ఘర్షణపడుతున్నారు. కేంద్రబలగాలను అడ్డుకొనేందుకు, వాటినుంచి తమవారిని రక్షించుకొనేందుకు మీతీ మహిళలు హింసకు పాల్పడుతున్న ఘట్టాలు అనేకం చూస్తున్నాం. మీతీలు, కుకీల మధ్య వైరమే తప్ప సయోధ్యకు ఏమాత్రం తావులేని వాతావరణంలో, ఎవరికి వారు అడ్డుగోడలు కట్టుకుంటూ, తమ తమ ప్రాంతాలను రక్షించుకుంటున్నారు. నిత్యావసరాల సరఫరాకు కూడా తీవ్ర ఆటంకం వాటిల్లుతున్నందున ధరలు పెరిగి పేదలు ప్రధానంగా ఇబ్బందిపడుతున్నారు. కొన్ని నెలలపాటు ఉధృతంగా సాగిన హింసాకాండ ఇప్పుడు తగ్గుముఖం పట్టిందన్న ప్రభుత్వవాదన నిజమే అనుకున్నా, అడపాదడపా సాగుతున్న పరస్పర కాల్పులు, దాడుల ఘటనలు తిరిగి విద్వేషాన్ని రాజేస్తున్నాయి. పోలీసుల చేతుల్లోనుంచి మాయమైన వేలాది తుపాకులు హింస నిరవధికంగా సాగడానికి ఉపకరిస్తున్నాయి. పౌరసమాజం కూడా నిలువునా చీలిన స్థితిలో పరస్పర విశ్వాసాన్ని పెంపొందించాల్సిన కేంద్రప్రభుత్వం క్రియాశీలకంగా వ్యవహరించకుండా రాష్ట్రాన్ని బీరేన్‌సింగ్‌కు పూర్తిగా వదిలేసింది. ప్రజాసమూహాల మధ్య సయోధ్య సాధించనంతవరకూ చిన్న నిప్పురవ్వ కూడా దావానలంగా మారుతుంది. నమ్మకాన్ని పెంచే, గాయాలు మాన్పేదిశగా ఎటువంటి ప్రయత్నాలు చేయకుండా కేవలం ఇంటర్నెట్ నిషేధంతోనో, సాయుధచట్టాన్ని ప్రయోగించడం ద్వారానో పరిస్థితులను దారికితేవడం అసాధ్యం. ఆ దిశగా అడుగుపడాలంటే, ముఖ్యమంత్రిగా ఉండే నైతిక అర్హత కోల్పోయిన బీరేన్ సింగ్ స్థానంలోకి మరొకరు రావడం అవసరం. రాష్ట్రప్రభుత్వం తమకు పూర్తిగా సహకరిస్తున్నదని, ముఖ్యమంత్రిని మార్చేది లేదని గతంలో ప్రకటించి, అరవైవేలమంది కేంద్రబలగాలతో శాంతిభద్రతల నిర్వహణను పూర్తిగా తమ అధీనంలోకి తీసుకున్న హోంమంత్రి అమిత్ షా పరిస్థితులను ఏమాత్రం చక్కదిద్దలేకపోవడం ఆశ్చర్యకరం. నెలలతరబడి మణిపూర్ అలా మండుతూనే ఉండటం వెనుక మన ఊహకు అందని భారీ కుట్ర ఏదో ఇంకా మిగిలే ఉందని అనిపిస్తోంది.

## గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం: వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి



చీరాల, సెప్టెంబర్ 28, ప్రజాపాలన : డా.ఎన్.టి.ఆర్.ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాల ఎన్.ఎస్.ఎస్.వారి ఆధ్వర్యంలో, గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి, వైద్య సేవలు అందించి, ఉచితంగా మందులను అందజేయడం అభినందనీయమని, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణా రెడ్డి అన్నారు. డా.ఎన్.టి.ఆర్.ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాల ఎన్.ఎస్.ఎస్.కార్యక్రమాలలో భాగంగా, చీరాల మండలం కావూరి వారి పాలెం గ్రామంలో, ఏర్పాటు చేసిన ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరంలో, రెండవ రోజు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఎన్.ఎస్.ఎస్. ఉచిత వైద్య శిబిరంలో, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ అజ్మతుల్లా, కళాశాల ఫార్మసిస్ట్‌తో కలిసి, సుమారు 150 మందికి పైగా ఉచితంగా వైద్యసేవలను అందించి, వారికి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి వ్యవ హారాల డీన్ డా.పి.సాంబశివరావు, అసోసియేట్ డీన్ ఇంచార్జి డా.సి హెచ్. వి.వి.సత్యనారాయణ, చీరాల రైతు భరోసా కేంద్రాల చైర్మన్ కావూరి రమణా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య అవసరాల యొక్క ప్రాముఖ్యత, సరైన పోషకాహార విలువల గురించి తెలి పారు. గ్రామస్తులకు స్వ యంసహాయం, నిజమైన సేవకు తాత్పర్యమని వివరించారు. సమతుల్య ఆహార పోషణ ఆవశ్యకత పై, గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ, సమతుల్య ఆహార పోషణ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్ డా.విమల బీరా, డా.బ్లెస్సి సాగర్, వ్యాయామ అధ్యాపకులు ఫణీంద్ర కుమార్ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు మాట్లాడుతూ, రానున్న రోజు లలో గ్రామానికి మరింత సేవలను అందిస్తామన్నారు.

## 20వేల రూపాయలు డ్రస్సులు అందించిన లక్ష్మీ విజయ హాస్పిటల్ తగరపువలస




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 28: విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గం తగరపువలస లక్ష్మీ విజయ హాస్పిటల్ జనరల్ అండ్ చిన్న పిల్లల డాక్టర్ రామభద్రరాజు, డాక్టర్ రమ్య దంపతుల తమ కుమార్తె జన్మదిన సందర్భంగా లిటిల్ బాలల సంరక్షణ కేంద్రం పిల్లలకు యోగ డ్రెస్సులు అందజేశారు అదేవిధంగా ఆశ్రమంలో ఉన్న పిల్లలకు ఏ విధమైన రైతు సదుపాయాలు కావాలన్నా మా హాస్పిటల్ సిబ్బంది నుంచి ఉచితంగా అన్ని సౌకర్యాలు అందిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు

## సమాజంలోని దురాచారాలను ప్రశ్నించి ఆలోచింపచేసిన కవి చక్రవర్తి గుర్రం జాషువా



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: రోటరి క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి వారి ఆధ్వర్యంలో గుర్రం జాషువా గారి 128వ జయంతి సందర్భంగా సత్తెనపల్లి స్టేషన్ రోడ్ లోని గుర్రం జాషువా గారి విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ జోనల్ చైర్మన్ బెల్లంకొండ నాగ సాయిప్రసాద్ మాట్లాడుతూ నవయుగ చక్రవర్తి, పద్మభూషణ్, కళా ప్రపూర్ణ, కవి కోకిల, లాంటి ఎన్నో బిరుదులను సొంతం చేసుకొని తెలుగువారికి ఎన్నో ఆణిముత్యాలు లాంటి రచనలు అందించిన కవి అని, సమాజంలో దురాచారాలను ప్రశ్నించి ఆలోచింప చేసిన కవి గుర్రం జాషువా అని కొనియాడారు. రోటరీ సభ్యులు జాషువా గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రచనల ద్వారా ఎన్నో అవార్డులు అందుకున్న ఏ ఆర్ జక్కం, డాక్టర్ సరికొండ రమాదేవి లను సన్మానించి రోటరీ సాహితీ పురస్కారాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు మాతంగి సాంబశివరావు, సెక్రటరీ సరికొండ రమాదేవి, ట్రెజరర్ వనమా నాగేశ్వరరావు, కవి కోకిల శ్రీ గుర్రం జాషువా సాహితీ సేవా సంస్థ సభ్యులు పాలెపోగు ఇర్మియ, సురేష్ బాబు, చిలకా జాన్సన్, గార్లపాటి ప్రభాకర్, కలపాల ప్రేమ్ కుమార్, దారా జాషువా, తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల వికలాంగుల కార్యాలయంలో ఘనంగా భగత్ సింగ్ 116వ జయంతి కార్యక్రమం



కడప, ప్రజాపాలన ప్రతినిధి : భారతదేశ స్వాతంత్రోద్యమ తొలితరం యువనాయకుడిగా, విప్లవవీరుడుగా , బ్రిటిష్ వారికి కంటిమీద కునుకులేకుండా చేసిన ధీరోదాత్తుడుగా, త్యాగశీలిగా , భారతదేశ స్వాతంత్ర పోరాటానికి ఊపిరిలూదిన విప్లవోద్యమ నాయకుడిగా ఖ్యాతి గడించిన , భరతమాత ముద్దుబిడ్డ , షాహిద్ భగత్ సింగ్ త్యాగనిరతి, భరత జాతి చరిత్ర ఉన్నంత వరకు చిరస్మరణీయంగా ఉంటుందని , ఆయన చూపిన తెగువ , పట్టుదల , దేశభక్తి, పోరాట తత్వాన్ని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని పట్టణ ఎస్సై సత్యనారాయణ పేర్కొన్నారు.స్వాతంత్రోద్యమ విప్లవ వీరుడు భగత్ సింగ్ 116 వ జయంతిని పురస్కరించుకుని స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్సై సత్యనారాయణ, కెనరా బ్యాంక్ మేనేజర్ శ్రీనాథ్ నాయక్ తదితరులు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం స్థానిక కెనరా బ్యాంకులో ఉద్యోగిగా పనిచేస్తున్న నల్లపురెడ్డిపల్లెకు చెందిన మూలివెంకటరమణారెడ్డి అనే అంధుడు, తోటి వికలాంగులకు గృహోపకరణాలు ప్రముఖుల చేతులమీదుగా పంపిణీ చేశారు.విశిష్ట అతిథిగా విచ్చేసిన కెనరా బ్యాంకు పులివెందుల శాఖ మేనేజర్ శ్రీనాథ్ నాయక్ మాట్లాడుతూ తమ బ్యాంకులో పనిచేస్తున్న సహచరుడు వెంకట రమణారెడ్డి సేవానిస్ఫూర్తిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని, దివ్యాంగులు స్వయం ఉపాధి పొందేందుకు తమ బ్యాంకు ఎల్లప్పుడు రుణాలు అందించేందుకు సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు రఘునాథరెడ్డి మాట్లాడుతూ 1907 సెప్టెంబర్ 28 న పంజాబ్ లో జన్మించిన భగత్ సింగ్ చిన్న వయసులోనే దేశభక్తిని అలవరచుకుని, భరతమాత దాస్య శృంఖలాలను తెంచేందుకు , భారతదేశ స్వాతంత్ర్య పోరాటం లో పాల్గొని, హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ పార్టీని స్థాపించి , బ్రిటిష్ పాలనపై ఎదురు తిరిగారని, అలాగే ప్రముఖ అతివాద నాయకుడు లాలాలజపతిరాయ్ పై లాఠీఛార్జ్ చేసి ఆయన మరణానికి కారకుడైన ఆంగ్ల పోలీస్ అధికారిని కాల్చి చంపాడని , బ్రిటిష్ కేంద్ర శాసన సభ పై బాంబులు విసిరి, కరపత్రాలు పంచి , ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినాదాలు చేసి , బ్రిటిష్ వారిని దేశం విడిచి వెళ్లాలని హుకుం జారీ చేశారని, దీంతో ఆగ్రహించిన బ్రిటిష్ సర్కార్ భగత్ సింగ్ తో పాటు ఆయన అనుచరులను సుఖదేవ్ , రాజగురులను 1931 మార్చి 23న లాహోర్ జైలులో ఉరి తీయడం జరిగిందని , 23 సంవత్సరాల చిన్న వయసులోనే తన అమూల్యమైన ప్రాణాలను భరత మాతకు అంకిత మిచ్చిన ముద్దుబిడ్డ భగత్ సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్వర్క్ నాయకులు ఇరికిరెడ్డి రఘునాథ రెడ్డి, కార్యవర్గసభ్యులు వేణు, అమీర్, హరికృష్ణ, బాషా తదితరులు పాల్గొన్నారు.

## తుడా చైర్మెన్ హెూదాలో గడప గడపకు మహా పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న చంద్రగిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



తిరుపతి జిల్లా, పాకాల మండలం, సెప్టెంబర్ 28 (ప్రజాపాలన న్యూస్): తుడా చైర్మెన్ హెూదాలో చంద్రగిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తొలిసారిగా గురువారం పాకాల మండలం ఉప్పరపల్లి పంచాయతీలో చేపట్టిన గడప గడపకు మహా పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఊట్లవారిపల్లిలో కొలువుదీరిన శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్య స్వామిని దర్శించుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆలయ పాలకమండలి చైర్మెన్ మహాసముద్రం పట్టాభి రెడ్డి ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఉప్పరపల్లి పంచాయతీ మల్లెల చెరువు గ్రామంలో గడప గడపకు పర్యటించిన యువ నాయకుడు మోహిత్ రెడ్డికి పెద్ద ఎత్తున బాణసంచా పేలుళ్లు.. పూల వర్షం కురిపిస్తూ.. గజమాలలతో పార్టీ నేతలు, గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. అడుగడుగున మల్లెలచెరువు పల్లి గ్రామ ప్రజానీకం నీరాజనాలు పలికారు. ప్రతి గడపలో మహిళలు ఆత్మీయ స్వాగతం, హారతులు పట్టి ఆత్మీయతను కనబరిచారు. గ్రామ పెద్దలు శాలువాలతో సత్కరిస్తూ అభిమానాన్ని చాటుకున్నారు. అంతకుముందు మల్లెల చెరువు గ్రామంలో శ్రీ వరసిద్ధి వినాయక ఆలయంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేమన ఇండ్లు గ్రామంలో ప్రజల ఆచారం మేరకు చెప్పులు లేకుండా గడప గడపకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పర్యటించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పాలన పట్ల ప్రశంసల జల్లు కురిపించారు.అడగకుండానే ఆదరించి అవసరానికి సాయం ఆందించే చెవిరెడ్డి కుటుంబం పట్ల బోడిగుట్లవారిపల్లి ప్రజలు సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేశారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమాన్ని, చేసిన అభివృద్ధిని ప్రతి గడపలో వివరించారు. ప్రజా రంజక పాలనను అందిస్తున్న సీఎం జగనన్నను తిరిగి తప్పక ఆదరించాలని విన్నవించారు. ఉప్పరపల్లి పంచాయతీలో ప్రజలకు ఆసరా, అమ్మ ఒడి, ఈబీసీ నేస్తం, రైతు భరోసా, వైఎస్సార్ చేయూత తదితర పథకాల కింద రూ. 10.25 కోట్ల సంక్షేమ నిధులు అందజేసినట్లు ఋూమోహిత్ రెడ్డి తెలియజేసారు. రూ. 5.38 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అడుగు జాడల్లో నడుస్తూ.. తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజా సేవకు అంకితమవుతానని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హామీ ఇచ్చారు. మోహిత్ రెడ్డి వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు స్థానిక ప్రజల పాల్గొన్నారు.

## మా అడవి తల్లి పైన ఆన.. చంద్రన్న అవినీతిపరుడు కాదు

తిరుపతి జిల్లా, చంద్రగిరి ,సెప్టెంబర్ 28 (ప్రజాపాలన న్యూస్): మా అడవి తల్లి పైన ఆనవేసి చెబుతున్నాం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సేవకుడే గాని అవినీతిపరుడు కాదంటూ ఆదివాసి గిరిజనులు అన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ యానాదులు, లంబాడీలు,ఎరుకల తదితర యస్టి కులాల వారు నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద గురువారం పాము సైతం చంద్రన్నకు అండగా అంటూ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. నృత్య గానంతో స్వామివారిని ఆరాధిస్తూ సంక్షేమ సారధి చంద్రబాబు నాయుడు త్వరగా బయటికి రావాలని లంబాడీలు ఆరాధ్య ఆరాధించటం అందరిని ఆకట్టుకుంది. తమ సాంప్రదాయ వాయిద్యాలతో యానాదులు దైవ ప్రార్థనలు చేయటం అందరికీ ఆలోచనలు కలిగించింది. చంద్రబాబు కోసం రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఆదివాసీ గిరిజనులకు చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తన సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా యానాదులు మాట్లాడుతూ చంద్రన్న పాలనలో తామెంతో సంతోషంగా ఉండినట్లు చెప్పారు. తమ గ్రామాలలో ఎస్టి ఉప ప్రణాళికల నిధులతో ఎన్నో మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలియజేశారు. తమ జాతికి టిడిపి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇచ్చేదాన్ని గుర్తు చేశారు. ప్రజాసేవ ఏ పరమావధిగా భావించి రెమ్మిగళ్ళు కష్టపడి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించిన చంద్రబాబు నాయుడుని కుట్రపల్లి అరెస్టు చేయటం తామంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు దీనికి కారకులైన వైసిపి వారు, వారికి వెనుక ఉన్నవారు త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అడవిని నమ్ముకుని బతికే తమకే చంద్రబాబు అరెస్టులో కుట్ర దాగి ఉన్నదని తెలుస్తూ ఉన్నదని పట్టణవాసులకు దీనిపైన మరింత సమాచారం ఉండే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. అందరూ తమ భేదాలు వదిలి ప్రజా నాయకుడు చంద్ర బాబుకు అండగా నిరుద్దామన్నారు. లంబాడి మహిళలు మాట్లాడుతూ ఆ వెంకటేశ్వర స్వామి చంద్రబాబును ఇబ్బంది పెట్టకుండా ప్రజాక్షేత్రంలోకి తీసుకొని రాగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు పాలనలో తమ తాండాలు ఎంతగానో అభివృద్ధి చెందాయని తెలియజేశారు. ప్రజా జీవనానికి దూరంగా ఉండే తమ తాండాలలో ఉన్నత మౌలిక సదుపాయాలను కల్పించిన ఘనత చంద్రబాబుదేనన్నారు. చంద్రబాబు చూపిన చొరవతో తమ బిడ్డలు ఉన్నత విద్యావంతులై ఎన్నో ఉపాధి అవకాశాలు పొందారు అని చెప్పారు. మాలాంటి ఆదివాసి గిరిజనులకు అన్ని విధాల సంక్షేమ పథకాలు చేర్చిన చంద్రబాబును రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. ఇన్ని కుట్రలు పన్నిన చంద్రబాబు స్వచ్ఛమైన కొమ్మ తేనె లాగా బయటికి రాగలరని చెప్పారు. మరొక్కసారి చెబుతున్నాం ప్రకృతి మాత ఒడిలో నివసించే తామంతా చంద్రబాబు విడుదలయ్యే వరకు తమ వంతు నిరసనలు చేస్తూనే ఉంటామని ప్రతిజ్ఞ బూనారు.

అందరి ప్రార్థనలు చంద్రన్నకు కొండంత అండ

కులాలకు మతాలకు వర్గాలకు పార్టీలకు అతీతంగా లక్షలాదిమంది చేస్తున్న ప్రార్థనలు చంద్రబాబుకు కొండంత అండనిస్తాయని పులివర్తి నాని అన్నారు చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద గురువారం రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఎస్టి జాతుల వారికి ఆయన సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుట్రలు పన్నీ చంద్రన్న ను అనగదొక్కాలనుకోవటం వైసిపి చేసిన పెద్ద తప్పుగా తెలిపారు. వైసీపీ చేసిన తప్పుకు త్వరలో తగిన ఫలితం అనుభవిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే కాక దేశ విదేశాలలో చంద్రబాబు అవినీతివంతుడు కాదు ప్రజా సేవకుడని ముక్తకంఠంతో ప్రజలు తమ నిరసనలు తెలుపుతూ ఉన్న వైసీపీ చీమకుట్టినట్లు కూడా పట్టించుకోకపోవడం వారి అహంకారానికి ఉదాహరణగా చెప్పవచ్చున్నారు. ఏమైనా చంద్రబాబు ప్రజల మనిషిని ప్రజాసేవ కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం యువత భవిష్యత్తు కోసం కడిగిన ముత్యం వలే తిరిగి ప్రజాక్షేత్రంలోకి తొందరలో అడుగు పెట్టగలరని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వందలాదిమంది మహిళలు యువత నాయకులు పాల్గొని తమ సంఘీభావం తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వైసీపీ కార్యకర్త షేక్. మున్నాని పరామర్శించిన నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి.)రొంపిచర్ల మండలంలోని తుంగపాడు వాగు వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో నరసరావుపేట పట్టణంలోని వరవకట్ట చెందిన షేక్. మున్నాను ఈ రోజు మహాత్మా గాంధీ హాస్పిటల్ లో నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హాస్పటల్ కు వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి పై వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రిలోని డాక్టర్లకు తెలిపారు అనంతరం షేక్. మున్నా చికిత్స నిమిత్తం 20,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్నా ఫ్రెండ్స్ సర్కిల్, తదితరులు పాల్గొన్నారు..

## "బాబుకు తోడుగా" రిలే నిరాహార దీక్ష కార్యక్రమం 16వ రోజు

సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ని అన్యాయంగా,అక్రమంగా అరెస్టు చేసిన విధానాన్ని, రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశత్వ వైఖరిని ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు సత్తెనపల్లి పట్టణంలోని కన్నా గారి క్యాంప్ ఆఫీసులో రాజుపాలెం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 16వ రోజు "రిలే నిరాహార దీక్షలో" పాల్గొన్న వారికీ నిమ్మరసం వచ్చి దీక్షను విరమింపజేసిన మాజీ మంత్రివర్యులు సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ ఈ కార్యక్రమంలో రాజుపాలెం మండల అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు గారు, రాజుపాలెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాకాల అంబేద్కర్ భవనంలో ఘనంగా జాషువా జయంతి




తిరుపతి జిల్లా, పాకాల మండలం, సెప్టెంబర్ 28 (ప్రజాపాలన న్యూస్): పాకాల అంబేద్కర్ భవన కమిటీ సభ్యులు నవయుగ చక్రవర్తి పద్మభూషణ్ గుర్రం జాషువా 128వ జయంతి సందర్భంగా పాకాల అంబేద్కర్ భవనంలో గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. "రాజు మరణిస్తే ఒక తార నేల రాలిపోతుంది, అదే కవి మరణిస్తే ఒక తార నింగిలో చేరుతుంది. రాజు రాతి విగ్రహాలలో జీవిస్తే, తన రచనలు చదివే ప్రజల హృదయాల్లో ఎప్పుడూ జీవించే ఉంటాడు కవి"– "గుర్రం జాషువా" అన్న ఆయన రచనలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ భవనం కమిటీ సభ్యులు గుండ్లపల్లి ఆంజనేయులు, ఆనందయ్య, డాక్టర్ సుధాకర్ ప్రభు, శివ, ప్రభు, గణేష్, , బాబు, నాగరాజు, శీను, నాగేశ్వరావు మొదలగువారు పాల్గొన్నారు.

## కొవ్వలి ఆధ్వర్యంలో ఆక్యుపంచర్ వైద్య శిబిరం



నరసాపురం, సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) : కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు పట్టణంలోని 7వ వార్డులో ఆయన నివాసం వద్ద ఆక్యుపంక్చర్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నామని ఈ అవకాశాన్ని నరసాపురం పట్టణం, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు విజ్ఞప్తి చేశారు. తల, మెడ, మడమ, మోకాళ్ళు, మైగ్రెన్, స్త్రీల సమస్యలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రముఖ ఆక్యుపంక్చర్ వైద్యులు, కొవ్వలి ఫౌండేషన్ కార్యదర్శి కొండా శ్రీధర్ ఆక్యుపంక్చర్ వైద్యం ద్వారా ఉచితంగా ఉపశమనం కల్పిస్తున్నారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొవ్వలి రామ్మోహన్ నాయుడు కోరారు. మరిన్ని వివరాలకు తమ ఫోన్ నెంబర్ 9849304430 ను సంప్రదించాలని ఆయన సూచించారు.

## సమసమాజ నిర్మాణ స్ఫూర్తిప్రదాత గుర్రం జాషువా

**మాజీఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



నందిగామ సెప్టెంబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణం కాకాని నగర్ నందు గురువారం మాజీ శాసనస భ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయం నందుగు ర్రం జాషువా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటా నికి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పూలమాలలు వేసి ఘనమైన అంజలిని ఘటించారు ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ జాషువా రచనలలో పిరదౌసి గబ్బిలంఒక మచ్చుతునక. అన్నారు. ఆయన రచన లు సమసమాజ అభివృద్ధికి మచ్చు తునకలని ఆమె అన్నారు1964లో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కా రం. 1970లో కళాప్రపూర్ణ బిరుదు,పద్మభూషణ పుర స్కారం జాషువా గారికిలి లభించిందని ఈ సందర్భం గా గుర్తు చేశారు.

## ముస్లిం సోదరులకు మిలాద్ -ఉన్ -నబీ శుభా కాంక్ష లు తెలిపిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహనరా వు

నందిగామ సెప్టెంబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణపరిధిలో ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబి వ ర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణ పురవీధుల్లో జెం డా చేత భూని శాంతి ర్యాలీని నిర్వహించారు ఈ ర్యా లీలో స్థానిక ఎమ్మెల్యే జగన్మో హన్ రావు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతృత్వం, శాంతి, కరుణ, ఐకమత్యం, ధార్మిక చింతన, సమాన త్వం ప్రపంచమంతా వెల్లివిరియాలన్నారుమహమ్మద్ ప్రవక్త సర్వ మానవాళికి స్నేహాన్ని, ఆప్యాయతల్ని, మంచితనాన్ని పంచాడని ఆయన చూపిన దైవిక మా ర్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సూచించారు. ప్రపంచానికి అల్లాహ్ చూపిన బాట నేటికీ ప్రతి ము స్లిం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సాటి మనుషుల పట్ల ప్రేమ, సమాజం పట్ల బాధ్యత, ప్రపంచశాంతి మ హమ్మద్ ప్రవక్త మానవాళికి ఇచ్చిన గొప్ప సందేశాలని చెప్పారు. అదేవిధంగా ముస్లిం మైనారిటీ ప్రజల సా మాజిక, ఆర్థిక, ఆధ్యాత్మిక అభ్యున్నతికి రాష్ట్ర ప్రభు త్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు సత్ఫలితాల ని స్తున్నాయన్నారు. అల్లాహ్ దీవెనలతో అందరికీ మం చి జరగాలని మనసారా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,వైయస్ఆ ర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం మైనారిటీ నా యకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు





## వీరాంజనేయ స్వామి దేవస్థానం మహిళా అధ్యక్షురాలుగా కోట లక్ష్మి సుజాత



కారంపూడి.. సెప్టెంబర్28... ప్రజాపాలన... ప్రతినిధి... పట్టణంలోని శ్రీ వీర్ల అంకాలమ్మ తల్లి దేవస్థానం గుడి సెంటర్లో శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం మహిళా అధ్యక్షులు ఎన్నిక జరిగింది ఈ ఎన్నికలో మహిళలందరూ కలిసి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం అధ్యక్షురాలుగా కోటా లక్ష్మి సుజాతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం కోట లక్ష్మి సుజాతను మహిళలందరూ కలిసి దృశ్యాలవాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. దేవస్థాన అర్చకులు దిలీప్ కుమార్ ఆచార్యులు మాట్లాడుతూ శ్రీ వీరాంజనేయ షిరిడి సాయిబాబా దేవస్థానంలో ఏడు సంవత్సరాల క్రితం శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఉత్సవ విగ్రహం కోట వెంకటకృష్ణ ధర్మపత్ని లక్ష్మి సుజాత వారు బహుకరించారు దసరా నవరాత్రుల్లో తొమ్మిది రోజులపాటు పూజలు అందుకుంటున్న కనకదుర్గమ్మ అమ్మవారు అని అర్చకులు తెలియజేశారు.

## కటకటాల వెనుక కుట్రలు పన్ని బయటకు వచ్చి అమలు చేస్తున్న జగన్ రెడ్డికి త్వరలో బుద్ధి చెప్తాం..

**నర్సరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్. చదలవాడ.**




పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 28 (ప్రజా పాలన ప్రతినిధి. )కటకటాల వెనుక కుట్రలు పన్ని బయటకు వచ్చి అమలు చేస్తున్న జగన్ రెడ్డికి త్వరలో బుద్ధి చెప్తాం అని నర్సరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్. చదలవాడ అరవింద బాబు అన్నారు. క్లస్టర్ నెం 4 వసంత యలమంద ఆధ్వర్యంలో 16 వ రోజు రిలే నిరాహార దీక్షలో కూర్చున్న నరసరావుపేట మండలం క్లస్టర్ యూనిట్ బూత్ కన్వీనర్ మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలుబి దీక్షలో కూర్చున్న వారికి పూలమాల వేసి దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చదలవాడ అరవింద బాబు . ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ చంద్రబాబు పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడంపై మేము సైతం బాబు కోసం అంటూ 15 వ రోజు రిలే నిరాహార దీక్ష చేయడం జరుగుతుంది అన్నారు. జగన్ రెడ్డి కుటుంబం మొత్తం నేరస్తులే ఉన్నారు వాళ్ళు నీతులు చెప్తుంటే మనం వినాల్సి వస్తుంది అన్నారు. సైకో బ్యాచ్ కి చిప్పకూడు తినిపించే వరకు తెలుగు తమ్ముళ్లు నిద్రపోకూడదు అని తెలియజేశారు. కటకటాల వెనుక కుట్రలు పన్ని బయటకు వచ్చి అమలు చేస్తున్న జగన్ రెడ్డికి త్వరలో బుద్ధి చెప్తాం అన్నారు అనంతరం దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేసిన డాక్టర్ కడియాల వెంకటేశ్వర్లు గారు, డాక్టర్ ఓగురి కోటయ్య గారు, డాక్టర్ మోహన్ శేషు,డాక్టర్ చెరుకూరి కోటేశ్వరరావు గారు, ఈ కార్యక్రమంలోగోనుగుంట్ల కోటేశ్వరరావు. బండారుపల్లి విశ్వేశ్వరరావు , కాసా రాంబాబుముప్పాళ్ల నాగేశ్వరావు, కడియాల రమేష్బొడ్డపాటి పెరయ్య, బత్తుల రామకిషోర్కొల్లి వెంకటేశ్వర్లు , ఇండ్లమూరి రామారావుకడియం కోటి సుబ్బారావు , పులిమి వెంకట రామిరెడ్డి ,వాసిరెడ్డి రవి , పులుకూరి జగ్గయ్య దండ శివరామకృష్ణ , వసంత యలమంద జాగార్లమూడి హనుమాతరావు, ఆలపాటి శ్రీనివాసరావు ,మల్లికార్జున రావు ,సైదరావుకోటయ్య ,మదీనా ఖాజా , మీరవాలి ,మబుమదీనా ఖాజా ,మన్నాను షరీఫ్ సుభాని, అలీ ,సూర్యనారాయణ శిఖినం అమర్నాథ్ , పుచ్చాకాయల బసవేశ్వర రావు , ముచ్చు వీరయ్య , వీరప్పయ్య ,జల్లపల్లి శేషమ్మ , కనుమూరి లక్ష్మి , లక్ష్మిరవణా,వెంకాయమ్మ ,గుర్రం సుబ్రహ్మణ్యం వెంకటేశ్వర్లు బాలస్వామి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గడపగడపలో సంక్షేమం.. సంస్కరణల సాహసం..

**గత నాలుగేళ్ల మేలును ఇంటింటికి తిరిగి వివరిస్తున్న మంత్రి అంబటి**



చౌటపాపాయిపాలెం (రాజుపాలెం): ప్రజాపాలన : గడపగడపలో సంక్షేమం, సంస్కరణల సాహసోపేత నిర్ణయం సచివాలయం, ఇంటి వద్దకే పాలన లాంటి విప్లవాత్మకమైన చర్యలతో ముఖ్యమంత్రి జగన్ వెూహన్ రెడ్డి సుస్థిర పాలనను అందిస్తున్నారని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. గురువారం చౌటపాపాయిపాలెం లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని 228 నివాసాలను సందర్శించి ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలు అందించి, ఆయా కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్నారు. ప్రభుత్వ సేవలపై ఆరాతీస్తున్నారు. అమ్మా.పెన్షన్ అందిందా.., సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయి, వాలంటీర్ల పనితీరు ఎలా ఉంది... అంటూ వారిని వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. గృహాలలో ఉన్న వృద్ధులను, వికలాంగులను పరామర్శించి వారికి అండగా ఉంటామని పేర్కొంటున్నారు. పారదర్శకంగా అందిస్తున్న సంక్షేమ పథకాలను, ప్రభుత్వ సంస్కరణలతో కూడిన పాలన ప్రజలు గుర్తుంచుకొని గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి వ్యత్యాసాన్ని గమనించాలని మంత్రి కోరుతున్నారు.మండల స్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులు సంయుక్తంగా గ్రామాలలో సందర్శించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. ప్రతి గ్రామానికి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం లో మంజూరు చేసే రూ 20 లక్షలతో శాశ్వత వనరుల సమకల్పన, సమస్యల పరిష్కారం అభివృద్ధి పనులకు వినియోగిస్తామని ఆయన వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు , ఎంపిపి తెలుకుట్ల రాజేశ్వరి , మండల నాయకులు బాసులింగారెడ్డి, మర్రి సుబ్బారెడ్డి, ఎంపీడీవో టి శ్రీనివాసరావు, తహశీల్దార్ సర్పంచ్ అశ్రఫ్ ఉన్నీసా బేగం, వల్లాల నాగరాజు, హరి నాగేశ్వరరావు, నరసింహారావు, సచివాలయ సిబ్బంది, పలు శాఖల అధికారులు, వాలంటీర్లు, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## జిపిఎస్ పేరుతో ఉద్యోగులని దగా చేసిన జగన్




చిత్తూరు, సెప్టెంబర్ 28 (ప్రజాపాలన న్యూస్): చిత్తూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ సప్తగిరి ప్రసాద్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్ర చేస్తున్నప్పుడు అధికారంలోకి వచ్చిన వారం రోజులకంతా సిపిస్ ను రద్దుచేసి( ఓపిఎస్) పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెడతానని చెప్పి దాదాపు రాష్ట్రంలో ఉన్న లక్షలాదిమంది ఉద్యోగస్తుల కుటుంబాల ఓట్లని కొల్లగొట్టి, తీరా అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు అయిన తర్వాత ఇప్పుడు జిపిఎస్ అనే కొత్త పథకం పేరుతో ఉద్యోగస్తులకు కుచ్చుటోపి పెట్టడానికి అసెంబ్లీలో బిల్లు పాస్ చేయడం అనేది ఉద్యోగస్తుల దగా చేయడమే అవుతుందన్నారు. కనీసం ఉద్యోగ సంఘాలతో జిపిఎస్ గురించి చర్చించకుండా ఉద్యోగస్తులు జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి. ఉద్యోగస్తులు దాచుకున్న డబ్బుతోనే వారికి పెన్షన్ ఇచ్చి ఆ పథకంకు జీ. పి.ఎస్ అనే పేరు పెట్టడం విడ్డూరంగా ఉందని, శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రజెందరెడ్డి మాట్లాడుతూ ఓ పి ఎస్ అమలు చేస్తే అప్పు పుట్టదని చెప్పడం ఆర్థిక మంత్రి మూర?త్వానికి నిదర్శనమన్నారు. కేవలం ఉద్యోగస్తుల యొక్క భవిష్యత్తును తాకట్టుపెట్టి అప్పు తెచ్చుకోవడానికి జిపిఎస్ పథకాన్ని తీసుకురావడం దురదృష్టకరమని, ఆర్థిక మంత్రికి ఆర్థిక వ్యవహారాల పైన కనీసం అవగాహన లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఉద్యోగ సంఘాలు తమ నిరసన వ్యక్తం చేస్తే వాళ్లపైన బైండోవర్ కేసులు పెట్టడం, వాళ్ళ ఇంటి దగ్గరకు వెళ్లి వాళ్ళ కుటుంబ సభ్యులు బెదిరించడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో ఒక నియంత పరిపాలన జరుగుతుందనీ, కాంట్రాక్టు ఉద్యోగస్తుల్ని పెర్మనెంట్ చేసినారని కొన్ని ప్రధానమైన ఉద్యోగ సంఘాలు, ముఖ్యమంత్రికి భజన చేసే బ్యాచి, పాలాభిషేకాలు అభిషేకాలు చేస్తున్నారని, లక్షలాదిమంది ఉద్యోగస్తులు డిమాండ్ చేస్తున్న ఓ పి ఎస్ ని అమలు చేయకుండా ఉంటే... ఈ ఉద్యోగ సంఘాలు ఎందుకు స్పందించడం లేదని తెలుగుదేశం పార్టీ నాయకులు సూటిగా ప్రశ్నించారు ?ఇప్పటికైనా ఉద్యోగస్తులు జీవితాలతో చెలగాటమాడితే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, బటన్ల నొక్కే ముఖ్యమంత్రి కి, ఉద్యోగస్తులు బటన్ నొక్కి తగిన విధంగా గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ సమావేశంలో టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ ,తవణంపల్లి మండల పార్టీ కార్యదర్శి మధు యాదవ్, జిల్లా క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షుడు గిరిబాబు,మండల్ బీసీ సెల్ అధ్యక్షుడు వినాయక, మైనార్టీ సెల్ నియోజకవర్గ కార్యదర్శి షబ్బీర్ భాష, నియోజకవర్గ బీసీ సెల్ అధికార ప్రతినిధి ధరణి ప్రకాష, లు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదల కోరుతూ ఆగని నిరాహార దీక్షలు



నందిగామ సెప్టెంబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణంలో రైతుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నం దు గురువారం నాడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ,వెంటనే విడుదల చేయా లని బాబు కోసం మేము సైతం" అంటూ మాజీ శాస నసభ్యులు తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో కొనసా గుతున్న రిలే నిరాహార దీక్షలలో భాగంగా 16 వ రోజు కొనసాగుతున్నాయి రిలే నిరాహార దీక్షలో ప ట్టణ తె లుగుదేశం పార్టీ మహిళ నేతలకు జనసేన నే తలు మరియు స్థానిక తెదేపా నేతలతో సౌమ్య కలిసి దండ ల ను వేసి దీక్షను ప్రారంభించి వారిదీక్షకుసంఘీభావం తెలిపారు

## ప్రతి ఒక్కరూ మహాకవి గుర్రం జాషువాని ఆదర్శంగా తీసుకోవాలి

**నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



పల్నాడు జిల్లా .నరసరావుపేట. సెప్టెంబర్ 28( ప్రజా పాలన ప్రతినిధి. ): ప్రతి ఒక్కరూ మహాకవి గుర్రం జాషువాని ఆదర్శంగా తీసుకోవాలని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు గురువారం జాషువా 128 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పద్మభూషణ్, నవయుగ కవి చక్రవర్తి, కవి కోకిల, కళా ప్రపూర్ణ, కవిత విశారద, కవి దిగ్గజ " గుర్రం జాషువా " 128వ జయంతి సందర్భంగా నరసరావుపేట పట్టణంలోని వారి విగ్రహానిక పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించిన నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఐఏఎస్ , జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ ఐఏఎస్. నరసరావుపేట పట్టణంలోని పల్నాడు రోడ్డు లో గుర్రం జాషువా గారి 128వ జయంతి వేడుకలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఐఏఎస్ , జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ ,ఐఏఎస్ ముఖ్యఅతిథిగా హాజరై మహాకవి జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జాషువా ఆనాటి కాలంలో వేల్లూరుకు పోయిన కులరక్కసికి వ్యతిరేకంగా, జాషువా తన కవితలతో నిప్పులు చెరిగాడు. అనేక రచనలు చేశాడు. అని ఆయన జాషువా కవితలను వివరించారు.ప్రతి ఒక్కరూ మహాకవి గుర్రం జాషువా ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఆయన బాటలో పయనించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్ లు, డైరెక్టర్లు, వార్డు ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్టాన్ని అంధకారంలో నెట్టేశారు.. ఆధారాలు లేని కేసుల్లో చంద్రబాబును అరెస్టు చేశారు

**నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ.**



పల్నాడు జిల్లా .నరసరావుపేట. సెప్టెంబర్ 28 (ప్రజా పాలన ప్రతినిధి. ) రాష్ట్రాన్ని అంధకారంలో నెట్టేశారు ఆధారాలు లేని కేసులో చంద్రబాబు ని అక్రమ అరెస్టు చేశారు. తగిన మూల్యం చెల్లించుకోక తప్పద ని నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట పట్టణం 3వ వార్డు నందు ఇంటింటికి తిరిగి బాబు ని అక్రమంగా అరెస్టు చేశారు ఏ ఆధారాలు లేవని కక్షపూరితంగా చేసింది అని ప్రజలకు తెలియజేశారు ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అంధకారంలో నెట్టిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు ఇటువంటి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రతి ఒక్కరూ సైనికులా పోరాటం చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మేము సైతం బాబు కోసం అంటూ నినాదాలు చేస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డు నాయకులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కవి కోకిల గుర్రం జాషువా జయంతి

సత్తెనపల్లి ప్రజాపాలన : ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ దాసరి జ్ఞాన్ రాజ్ పాల్ గారు అధ్యక్ష వహించారు. దళిత మహాసభ ఉపాధ్యక్షులు శ్రీ కొరబండి ఆంథోని గారు మాట్లాడుతూ జాషువా గారు ఆనాటి కాలంలో వేల్లూరు కు పోయిన కులరక్కసికి వ్యతిరేకంగా, జాషువా గారు తన కవితలతో నిప్పులు చెరిగాడు. అనేక రచనలు చేశాడు. అని ఆయన జాషువా గారి కవితలను వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి మాద0శెట్టి వేదాద్రి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాంద్ భాషా గారు, అంబేద్కర్ ప్రజా సంఘం నాయకులు దావులూరి కోటేశ్వరరావు గారు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జిల్లెల్ల పాల్ రాజు, ముప్పాళ్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కోటా ఆనంద్, మాల మహానాడు పట్టణ అధ్యక్షులు కూచిపూడి జాన్ బాబు, సిఐటియు నాయకులు పురుషోత్తం గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్దెల మోహన్ రావు, జెట్టి శేఖర్, షేక్ సుభాని, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ హైదర్, మొదలగు వారు పాల్గొన్నారు

## చంద్రబాబు హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి



నరసాపురం, సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) :తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు, రిమాండును ఖండిస్తూ నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలలో భాగంగా గురువారం 18వ రోజు రిలే నిరాహార దీక్షలో పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి సారథ్యంలో తెలుగు మహిళలు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు, డాక్టర్ రాజ్యలక్ష్మి లు మాట్లాడుతూ ఏవిధమైన ఆధారాలు లేకుండా తమ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుపై అన్యాయంగా అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం దుర్మార్గ చర్యని విమర్శించారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో చంద్రబాబు లక్షల కోట్ల రూపాయలతో రాష్ట్రాభివృద్ధికి పాటుపడ్డారని అన్నారు. ఏవిధమైన అవినీతికి పాల్పడని చంద్రబాబుపై లేనిపోని ఆరోపణలతో అక్రమ కేసులు పెట్టడం దారుణమని దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. చంద్రబాబు నాయుడుపై రాష్ట్ర మంత్రి రోజా చేస్తున్న విమర్శలను వారు ఖండించారు. ముఖ్యమంత్రి జగన్ మెప్పుకోసం మంత్రి రోజా దిగజారి చంద్రబాబును దుర్భాషలాడుతూ మాట్లాడటం సరికాదని రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అఖండ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని ఈ సందర్భంగా డాక్టర్ రాజ్యలక్ష్మి ధీమా వ్యక్తం చేశారు. ఈ నిరాహార దీక్షలో పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు కొలచన పద్మ, మాజీ కౌన్సిలర్ బోరా చిన్నాయమ్మ, జక్కం సుధారాణి, మహిళా కమిటీ కార్యదర్శి తాయారు, కంభాల వెంకటలక్ష్మి, రామలక్ష్మి, సత్తినేని దుర్గ, నియోజకవర్గ తెలుగు మహిళా కమిటీ కార్యదర్శి పాలా దుర్గాభవానీ, జక్కం శ్రీమన్నారాయణ, మల్లాడి మూర్తి, సంకు భాస్కర నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## భిక్షాటనతో నిరసన తెలిపిన తెదేపా నేతలు



భీమవరం, సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) :తెదేపా అధినేత చంద్రబాబుపై అక్రమ కేసులకు వ్యతిరేకంగా భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలో భీమవరం మండలం, పట్టణ తెదేపా నాయకులు పాల్గొనగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి వేంద్ర శ్రీనివాస్, కృష్ణబలిజ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యుడు గంట త్రిమూర్తులు ప్రారంభించారు. మండల టిడిపి అధ్యక్షుడు రేవు వెంకన్న ఆధ్వర్యంలో నిరాహారదీక్ష శిబిరం పరిసర ప్రాంతంలలో టిడిపి నాయకులు భిక్షాటన చేశారు. ఈసందర్భంగా గంటా త్రిమూర్తులు మాట్లాడుతూ వైసీపీ అరాచక ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేయాలనుకుంటున్న సమయంలో వైసీపీ ప్రభుత్వం చంద్రబాబును అక్రమంగా అరెస్టుచేసి జైలులో ఉంచారని విమర్శిస్తూ తిరిగి జగన్ పాలనవస్తే బిక్షాటన తప్పదని తెలిపేందుకే ఈరోజు భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు..మండల టిడిపి అధ్యక్షుడు రేవు వెంకన్న మాట్లాడుతూ బిక్షాటన కార్యక్రమంలో యాచకులు కూడా మాకు సంఘీభావం తెలుపుతూ బిక్షం వేశారని అన్నారు. ప్రజలనుంచి వచ్చిన నగదును యాచకులకు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు రేవు వెంకన్న, వీరవాసరం మండల ప్రధాన కార్యదర్శి వీరవల్లి శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరి సుబ్బారావు, నాయకులు బొడ్డు మోహన్, వీరమల్లు సూరిబాబు, కొయ్యలగడ్డ గణపతి, కొల్లాటి గోవింద్, కొల్లాటి నరసింహస్వామి, జిల్లా వెంకటేశ్వరరావు, బొమ్మిడి మధు, పొన్నాల నరసింహ స్వామి, బీద దానియేలు, పారంపూడి ఇసాక్, నసీమా బేగం, ఎండి.షబీనా, గంధం రాధ, మాదాసు కనకదుర్గ, నేదునూరి గంగాధర్, నల్లం గంగాధర్, కాప అమర్ బాబు, గోలగాని దుర్గారావు, చల్లబోయిన సుబ్బారావు, పంతం వెంకట సతీష్, గూడూరి రామకృష్ణ, పాల శ్రీరామదాసు, దొంగ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

### ప్రవక్త జ్ఞాపకార్థం పురవీధులలో భారీ ర్యాలీ
### హాజరైన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ సెప్టెంబర్ 28 ప్రజాపాలన జరిగినది ముస్లింలు పరమ పవిత్రంగా భావించే మిలాద్ ఉన్ నబి వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు పట్టణ పురవీధుల వెంట భారీ ర్యాలీ నిర్వహించారు. ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీలో స్థానిక తెదే పా నేతలతో కలిసి మాజీ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య పాల్గొని ముస్లిం సోదరులకు గాంధీ సెంటర్ నందు షర్బత్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తంగి రాల సౌమ్య మాట్లాడుతూ. మహమ్మద్ ప్రవక్త ప్రపంచ శాంతి కోసం ఆ అల్లాహ్ దూత గా వచ్చారనిమా నవాళి మనుగడకు ఆయన సూచించిన శాంతి మా ర్గం, సందేశం. ముఖ్య ఉద్దేశం అనిమిలదున్ నబీ ప్రవ క్త జన్మదినం సందర్భంగా జరుపుకునే పండుగ అని తెలిపారు. అనంతరం ప్రతిభ స్కూల్స్ నందు మిల దున్ నబీ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబి రాన్ని స్థానిక తెదేపా నేతలతో కలిసి సందర్శించడం జరిగినదిఈ కార్యక్రమంలో జామియా మసీదు మత గురువులు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు తెలుగుదేశం పార్టీ మైనారిటీ నేతలు, తెదేపా నాయ కులు తదితరులు పాల్గొన్నారు

# చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు నిరసనగా జగ్గంపేటలో 15వ రోజు రిలే నిరాహార దీక్షలు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: సెప్టెంబర్ 28: జగ్గంపేటలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కామరాజుపేట క్లస్టర్ ఇంచార్జ్ అడపా భరత్ కుమార్ ఆధ్వర్యంలో కామరాజుపేట, కొత్తపల్లి, తిరుమలాయపాలెం, మల్లవరం గ్రామానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు 15 రోజు రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. వారికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ నల్ల కండువాలు వేసి దీక్షా శిబిరానికి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 73 ఏళ్ల వయసు ...40 ఏళ్ళ ప్రజా జీవితం ...14 ఏళ్లు ముఖ్యమంత్రి ...15 ఏళ్లు ప్రతిపక్ష నేత ...14 లక్షలు కోట్ల బడ్జెట్ ఇంచుమించు ఆయన ఆదేశాలతో...అంతకు మించి కొన్ని వేల కోట్ల పెట్టుబడులు ప్రపంచ ప్రఖ్యాత కంపెనీల నుంచి, వాటి ద్వారా వచ్చిన ఉద్యోగాలు, మారిన మధ్య తరగతి బ్రతుకులు .. ఇది చంద్రబాబు ఇజం అని అన్నారు. భారతదేశంలోనే ఎవ్వరి వల్ల కానీ అతి పెద్ద FDI సాధించిన సీఎం. గా రికార్డ్ సృష్టించిన వ్యక్తి అని అది కూడా విడిపోయిన ఆంధ్రప్రదేశ్ కి రాళ్ల సీమలో ... నదుల అనుసంధానం నుంచి డ్వాక్రా, దీపం, కాలేజీలు, కొత్త కొత్త కోర్సులు లాంటి ఎన్నో పథకాలు చెప్పుకుంటూ పోవాలె కానీ ఎన్నో ఎన్నో ఆయన రికార్డులలో ... అలాంటిది స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో 251 కోట్ల అవినీతి అని అదే స్కిల్ డెవలప్మెంట్ ద్వార బాగుపడ్డ 2లక్షల 50వేల కుటుంబాల సాక్షిగా ఇప్పటికీ 18 రోజులు అక్రమంగా నిర్బంధించినా ఎక్కడా ఆయన తల వంచలేదు, ఆయన కుటుంబాన్ని, కార్యకర్తలను, అభిమానులను తలదించుకొనివ్వలేదు. నేరం ఒప్పుకోండి శిక్ష తగ్గుతుంది అంటే ... నేరం చూపించండి శిక్ష పెంచండి అనే దమ్ము ...బెయిల్ కోరుకుంటున్నారా అని న్యాయమూర్తి అడిగితే..బెయిల్ కాదు కేసే అక్రమ కేసు కొట్టేయండి అని ఇప్పటికి అడుగుతున్న విధానం.. నిజాయితీకి ఉన్న ధైర్యం అది.. అని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండా బాబు పాండ్రంగి రాంబాబు, అడపా బంగారు బాబు, పిర్ల వెంకటేశ్వరరావు, కటారి అంజనీ కుమార్, శ్రీకాకుళపు శేషుబాబు, పురం శెట్టి శివాజీ, ఈడుదల అర్జునరావు, వల్లేపల్లి సత్యనారాయణ, మరిసే అప్పారావు, వాకాడ ప్రసాద్, మతంశెట్టి సూర్యప్రకాశరావు, గొర్రెపల్లి శ్రీను, గంగిరెడ్ల దైవప్రసాద్, అడబాల సింగరయ్య, నన్నుం రాంబాబు, కొల్లం సత్తిబాబు పూజ్యుల శ్రీనివాసరావు, సావాడ ధనుష్, తదితరులు పాల్గొన్నారు.

## ఫాబ్ ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీల ఏర్పాటు

### ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 28: (ఫాబ్) ఆధ్వర్యంలో భీమిలిలోని వివిధ ప్రదేశాల్లో ఇరవై మూడు సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. గురువారం జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము చేతుల మీదుగా భీమిలి బీచ్ దగ్గర ఈ సిమెంట్ బెంచీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫాబ్ ప్రతినిధి సూర్య శ్రీనివాస్ ముసునూరి మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం ఫాబ్ తరపున భీమిలిలో ఇరవై మూడు సిమెంట్ బెంచీలను వేయడం జరిగిందని, ఇప్పుడు మరొక ఇరవై మూడు బెంచీలను సుమారు రెండు లక్షల రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సారి బెంచీల ఏర్పాటుకు సహకరించిన శ్రీ విద్యా ఇన్స్టిట్యూట్ ఆఫ్ కామర్స్ పూర్వ విద్యార్థులకు, విశ్రాంత ఉపాధ్యాయుడు ముక్కామల కామేశ్వరరావు, మరియు ఈ మధ్యకాలంలో మరణించిన స్వర్గీయ ఎన్. జగన్నాథం కుటుంబ సభ్యులకు ఫాబ్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా భీమిలి జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రామును ఫాబ్ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము మాట్లాడుతూ ఫాబ్ చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ప్రభుత్వం వైపు నుంచి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపడితే ప్రజోపకరంగా ఉంటాయని అన్నారు. ఫాబ్ ఆధ్వర్యంలో ముందు ముందు మరిన్ని మంచి కార్యక్రమాలను చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ఎన్. జనార్ధనరావు, డాక్టర్ కాళ్ళ లావణ్య, కీర్తి శేషులు ఎన్. జగన్నాథం కుటుంబ సభ్యులతో పాటు ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి సభ్యులు సన్నీ కాళ్ళ, సత్యనారాయణ విజ్జపు, నరేంద్ర కుమార్ కందివలస, అశోక్ కట్టమూరి, దేవానంద్ పెంటపల్లి, గోపి మారోజు, శ్రీరామ్ మూర్తి మొకర తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు




విశాఖ ప్రజాపాలన ప్రతినిది: జగత్ ప్రవక్త ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి జయంతి వేడుకైన ఈద్ ఏ మిలాద్-ఉన్-నబిని ముస్లిం సోదరులు విశాఖలో ఘనంగా జరుపుకున్నారు. సీరత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో వివిధ మసీదులకు చెందిన ముస్లింలు నగరంలో భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. స్ప్రింగ్ రోడ్ లోని రిజర్వులైన్ మసీదు వద్ద ప్రారంభమైన శాంతి ర్యాలీ డాల్ఫిన్ జంక్షన్, మహిళా కళాశాల జంక్షన్, సెవెన్ హిల్స్ జంక్షన్, జగదాంబ జంక్షన్ మీదుగా వన్ టౌన్ లోని హజ్రత్ ఇషాక్ మదిని ఔలియా రహితుల్లాలై వారి దర్గా వరకు సాగింది. ర్యాలీలో ఇస్లామిక్ జెండాలు చేతబట్టిన చిన్నారులు, తెల్లటి గుర్రాలు,ఒంటెలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ర్యాలీలో పాల్గొన్న ముస్లింలు ప్రవక్త సూక్తులను పెద్ద పెట్టున బిగ్గరగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సీరత్ కమిటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ లతీఫ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత ఫారూకి, కార్పొరేటర్లు బర్కత్ అలీ, మొహమ్మద్ సాదిక్, టిడిపి నేత మహమ్మద్ నజీర్, కాంగ్రెస్ నేత హైదర్ అలీ సింకా, , మెహబూబ్ షరీఫ్, , ఆసిఫ్, తదితరులు మాట్లాడుతూ నేడు సమాజం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు జగత్ ప్రవక్త మహమ్మద్ రసూలుల్లా సల్లల్లాహు అలైహి వసల్లం వారు 1400 సంవత్సరాల క్రితమే పరిష్కారం చూపించారని ఆయన బోధనలు ప్రపంచ ప్రజలందరికీ ఆదర్శప్రాయ అన్నారు. ర్యాలీ అనంతరం ఇషాక్ మదిని ఔలియా రహమతుల్లా అలై వారి దర్గా ముస్లిం మత గురువులు వద్ద ఫాతిహా నిర్వహించారు ర్యాలీకు హాజరైన ముస్లింలకు తబ రుక్ పంపిణీ చేశారు ర్యాలీ సందర్భంగా నగర పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

## తెలుగు మహిళల వినూత్న నిరసన



నరసాపురం, సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును వైసిపి ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ గురువారం మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో తెలుగు మహిళలు స్థానిక రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద వినూత్నంగా తమ నిరసనను వ్యక్తం చేశారు. వక్ర బుద్ధితో చంద్రబాబు నాయుడును అరెస్టు చేయించిన ముఖ్యమంత్రి జగన్ పాత్రధారికి డాక్టర్ రాజలక్ష్మి ఆధ్వర్యంలో తెలుగు మహిళలు రోజా పూలు ఇచ్చి దేవుడు అతని వంకర బుద్ధిని సరిచేసి మంచి బుద్ధిని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును ఏవిధమైన ఆధారాలు లేకుండా అన్యాయంగా అరెస్ట్ చేసినందుకు ముఖ్యమంత్రి జగన్ భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు కొలచన పద్మ,,మాజీ కౌన్సిలర్లు బోరా చిన్నాయమ్మ, జక్కం సుధారాణి, మహిళా కమిటీ కార్యదర్శి తాయారు, కంభాల వెంకటలక్ష్మి, రామలక్ష్మి, సత్తినేని దుర్గ, నియోజకవర్గ తెలుగు మహిళా కమిటీ కార్యదర్శి పాలా దుర్గాభవానీ తదితర మహిళా నేతలు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ఘనంగా అన్నసంతర్పణలు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిది: పట్టణంలో పలు వినాయక మండపాలలో ఘనంగా గణేష్ మహరాజ్ కు పూజాది కార్యక్రమాలు నిర్వహించి అన్న సంతర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా శివాజీ వీధిలో జయ నర్సింగ్ హెూమ్ వద్ద డా. బి వి. రమేష్ మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ను, బందెల దొడ్డి వీధిలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ను, మసీదు ప్రక్కన వీధిలో సత్యదేవా నర్సింగ్ హెూమ్ వెనుక వీధిలో పిల్లల ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కాకినాడ జిల్లా జె సి యస్ కో ఆర్డినేటర్, వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రామచంద్రపురం పార్టీ పరిశీలకులు డాక్టర్ ఒమ్మి రఘురామ్, డాక్టర్ రమేష్,పలువురు నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గ్రంధిని కలిసిన రూరల్ సిఐ



భీమవరం, సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) :భీమవరం రూరల్ సిఐగా బదిలీపై వచ్చిన బి. సత్యకిషోర్గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాసును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సిఐకు అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఏ విధమైన పొరపాట్లకు తావివ్వకుండా నిజాయితీగా పనిచేసి ప్రజల మన్నలను పొందాలని సూచించారు.

## రహదారుల పనులను వేగవంతం చేయాలి



భీమవరం, సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) :భీమవరం నియోజకవర్గ పరిధిలో ప్రస్తుతం జరుగుతున్న వివిధ రహదారుల పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆర్ అండ్ బి శాఖాధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆర్ అండ్ బి అధికారులతో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ రహదారుల పనులకు సంబంధించిన పరిస్థితులను ఆరా తీశారు. రహదారుల పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్ అండ్ బి ఈఈ లోకేశ్వరరావు, డిఈ రామరాజులు పాల్గొన్నారు.



## చంద్రముఖి 2 నాన్ థియేట్రికల్ పార్ట్ నర్స్ ఇవే!




రాఘవ లారెన్స్, కంగనా రనౌత్ ప్రధాన పాత్రల్లో, డైరెక్టర్ పి. వాసు దర్శకత్వం లో తెరకెక్కిన కామెడీ హారర్ మూవీ చంద్రముఖి 2. ఈ చిత్రం నేడు వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో గ్రాండ్ గా రిలీజ్ అయ్యింది. చంద్రముఖి చిత్రానికి సీక్వెల్ గా తెరకెక్కిన ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. అయితే ఈ సినిమా కి సంబందించిన డిజిటల్ హక్కులని ప్రముఖ ఓటిటి దిగ్గజం అయిన నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. అదే విధంగా టెలివిజన్ హక్కులని ప్రముఖ టీవీ ఛానల్ అయిన జెమిని టీవీ సొంతం చేసుకుంది. ఈ చిత్రం థియేట్రికల్ రన్ తర్వాత ఆడియెన్స్ కి నెట్ ఫ్లిక్స్ లో అందుబాటులో ఉండనుంది. లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ నిర్మించిన ఈ చిత్రానికి ఆస్కార్ అవార్డు విన్నర్ ఎంఎం కీరవాణి సంగీతం అందించారు. ఈ చిత్రం ఎలాంటి రెస్పాన్స్ ను సొంతం చేసుకుంటుందో చూడాలి.


## సంక్రాంతి యుద్ధంలో మాస్ ఈగల్

టాలీవుడ్‌లో సంక్రాంతి సీజన్‌ను ఉన్న డిమాండ్ గురించి తెలిసిందే. యంగ్ హీరోస్? టు బడా స్టార్స్? చాలా మంది ఈ పండక్కే వచ్చి పైసా వసూలు చేసుకుని వెళ్లిపోయేందుకు ఉవ్విళ్లూరుతుంటారు. చాలా మంది హీరోలకు ఈ ముగ్గుల పండగ సెంటిమెంట్ కూడా. వీరిలో మాస్ మాహారాజా రవితేజకు కూడా ఒకరు. ఆయన నటించిన పోలీస్ డ్రామా క్రాక్ కూడా సంక్రాంతి బరిలోనే దిగి బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది. అందుకే వచ్చే సంక్రాంతికి కూడా మాస్ మాహారాజా వచ్చేందుకు రెడీ అయిపోయారు. ఈ సారి ఈగల్?తో రానున్నారు. 'ధమాకా' లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత రవితేజ – పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కలిసి చేసిన చిత్రమిది. అందుకే ఈసారి మరింత కాన్ఫిడెంట్‌గా కనిపిస్తున్నారు. పండక్కు గట్టి పోటీ ఉన్నప్పటికీ.. సంక్రాంతికే ప్రేక్షకుల ముందుకు రావాలని చాలా గట్టిగా ఫిక్స్ అయ్యారు. కార్తీక్ ఘట్టమనేని ఈ 'ఈగల్' సినిమాను తెరకెక్కించారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్?కు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. సినిమా బలంగా ఉంటుందని అంటున్నారు. అందుకే ఈగల్? టీమ్? సంక్రాంతిని టార్గెట్ చేసింది. జనవరి 13న థియేటర్లలోకి రానున్న తాజాగా అనౌన్స్ చేసింది. ఇప్పటికే సంక్రాంతి బరిలో ఉన్న దిగబోయే చిత్రాల జాబితా కూడా రోజు రోజుకు భారీగా పెరుగుతూ వస్తోంది. సూపర్ స్టార్ మహేశ్ బాబు గుంటూరు కారం ఇప్పటికే రెడీ అయి ఉండగా.. రీసెంట్?గా విజయ్ దేవరకొండ – పరశురామ్? చిత్రం, తేజ సజ్జా హనుమాన్? కూడా ముగ్గుల పండక్కే రానున్నట్లు ప్రకటించారు. నాగార్జున నా సామిరంగ కూడా ఆల్మోస్ట్ సంక్రాంతికే కన్ఫామ్ చేసుకుంది. సలార్ దెబ్బతో క్రిస్మస్?కు విడుదల అవ్వాల్సిన వెంకీ సైంధవ్ కూడా సంక్రాంతికే అని అంటున్నారు. ఇక కోలీవుడ్ హీరో శివకార్తికేయన్ నటించిన అయలాన్ కూడా పతకాల పండక్కే ఖరారైంది. ఇప్పుడు ఈగల్ కూడా వచ్చి చేరిపోయింది. ఇకపోతే



ఈగల్ సినిమా విషయానికొస్తే.. చిత్రంలో మల్టీ షేడ్స్ ఉన్న పాత్రలో రవితేజ కనిపించనున్నారు. అనుపమ పరమేశ్వరన్, కావ్య థాపర్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. నవదీప్, మధుబాల ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. చూడాలి మరి ఈ చిత్రం మిగితా సినిమాల పోటీని తట్టుకుని ఎలాంటి రిజల్ట్?ను అందుకుంటుందో...

## స్కంద కి పార్ట్ 2 ప్లాన్ చేసిన బోయపాటి!




టాలీవుడ్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన కెరీర్‌లో తొలిసారి బోయపాటి శ్రీనుతో జతకట్టిన చిత్రం స్కంద. ఈ చిత్రం నేడు థియేటర్ల లో వరల్డ్ వైడ్ గా గ్రాండ్ రిలీజ్ అయ్యింది. అప్డేట్ ప్రకారం, మేకర్స్ సినిమా చివర్లో ఒక లీడ్‌ని వదిలారు. అంటే రానున్న రోజుల్లో స్కందకు సీక్వెల్ రాబోతుంది. స్కంద పార్ట్ 2కి సంబంధించిన ఈ న్యూస్ కి ఆడియెన్స్ నుండి మంచి రెస్పాన్స్ వస్తోంది. యాక్షన్, ఎమోషన్స్‌తో కూడిన ఈ చిత్రంలో రామ్ ఊర మాస్ అవతార్ లో కనిపించాడు. థమన్ సంగీతం అందించిన ఈ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటించింది. సాయి మంజ్రేకర్, శ్రీకాంత్ లు ఈ సినిమా లో కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి వసూళ్ళను రాబడుతుందో చూడాలి.


## బావ సినిమాపై మహేష్ కాన్ఫిడెన్స్!

సుధీర్ బాబు హీరోగా నటించిన ఏ సినిమాకైనా సూపర్ స్టార్ మహేష్ సహకారం ఉంటుంది. స్వయానా సొంత బావ కాబట్టి మహేష్ ని ఏ ఈవెంట్ కి ఆహ్వానించినా అందుబాటులో ఉంటే హాజరవుతారు. అలా కుదరని పక్షంలో సోషల్ మీడియా ద్వారా బావ సినిమా టీజర్..ట్రైలర్ రిలీజ్ చేస్తుంటారు. ఆ రకంగా బావ వెంట ఎప్పుడూ బామ్మర్ది ఉండనే ఉన్నారు. అలాగే టీజర్..ట్రైలర్ విషయంలో జెన్యూన్ ఫీడ్ బ్యాక్ ఇస్తుంటారు. సినిమాపై సుధీర్ బాబుకి ఏ మాత్రం సందేహం ఉన్నా! అలాంటి ప్రాజెక్ట్ విషయంలో మహేష్ని తానే ఇన్వాల్వ్ చేయరు. మహేష్ ఇమేజ్..పేరుని దృష్టిలో పెట్టుకుని అలా వ్యవహరిస్తుంటారు. తాజాగా సుదీర్ బాబు హీరోగా నటించిన



'మామా మశ్చీంద్ర' సినిమా ట్రైలర్ ను మహేశ్ లాంచ్ చేసిన సంగతి తెలిసిందే. అనంతరం విషెస్ కూడా తెలియజేసారు. ట్రైలర్ ని విడుదల చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేసారు. చూస్తుంటే ఈ సినిమా అదిరిపోయే విజయం అందుకునేలా ఉందని అభిప్రాయపడ్డారు. ఎంత సొంత బావ సినిమా అయినా ఏ సినిమా విషయంలో మహేష్ ఇలాంటి వ్యాఖ్యలు ఎప్పుడు చేయలేదు. తొలిసారి సినిమా అదిరిపోయేలా ఉంది అంటూ వ్యాఖ్యానించడం ఆసక్తికరమైన అంశం. మహేష్ మనసులో నుంచి వచ్చిన మాటగా తెలుస్తోంది. ఆ కామెంట్ మామ మశ్చీంద్రకి కోట్ల రూపాయల పబ్లిసిటీ తీసుకొచ్చేదే. మరి నిజంగా అదిరిపోతుందా? లేదా? అన్నది రిలీజ్ తర్వాత తేలుతుంది. అయితే మహేష్ ఈ మధ్య సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటున్నారు. స్టార్స్ సినిమాలు రిలీజ్ అవుతున్నాయంటే? ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు. సినిమా బాగుంటే చూసిన తర్వాత తన అభిప్రాయాన్ని పంచుకుంటున్నారు. ఆ సినిమా హిట్ టాక్ వస్తేనే మహేష్ చూసేది. లేదంటే ఎలాంటి ఫీడ్ బ్యాక్ ఇవ్వరు. ఈ నేపథ్యంలో 'మామ మశ్చీంద్ర' హిట్ టాక్ తెచ్చుకుంటే మహేష్ చూసి మరోసారి మెచ్చుకో వడం ఖాయం. మహేష్ ప్రశంస సుదీర్ బాబుకి మంచి బూస్టింగ్ ఇస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే ఆయన మహేష్ అభిమాని. కృష్ణ తర్వాత అభిమానించే స్టార్ అతనే.


## ఇంటెన్స్ మోడ్ లో రణ్బీర్ "యానిమల్" టీజర్!





అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్ చిత్రాలతో సూపర్ క్రేజ్ సొంతం చేసుకున్న డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం లో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్టైనర్ యానిమల్. ఈ చిత్రం టైటిల్ ను అనౌన్స్ చేసిన రోజు నుండే సినిమా పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం కి సంబందించిన ప్రచార చిత్రాలకి కూడా ఆడియెన్స్ నుండి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. లేటెస్ట్ న్యూస్ ఏంటంటే, ఈ సినిమా కి సంబందించిన టీజర్ ను మేకర్స్ నేడు రిలీజ్ చేయడం జరిగింది. టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా, ఇంటెన్స్ మోడ్ లో సాగింది. అనిల్ కపూర్ కి కొడుకు గా రన్బీర్ నటించారు. ఈ టీజర్ లో రన్బీర్ చెడ్డవాడు గా మారే సన్నివేశాల్ని హైలైట్ చేసి చూపించారు. రష్మిక మందన్న, బాబీ డియోల్ లు సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. ఈ ఇంటెన్స్ టీజర్ సినిమాపై కచ్చితంగా మరింత హైప్ పెంచేసింది అని చెప్పాలి. డిసెంబర్ 1, 2023 న భారతీయ ప్రధాన భాషలలో రిలీజ్ కానున్న ఈ సినిమా కోసం ఆడియెన్స్ ఎంతగానో ఎదురు చూస్తున్నారు.

## పెళ్లి పీటలు ఎక్కనున్న కంగనా?

బాలీవుడ్ క్వీన్ కంగనా రనౌత్ నటిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపుని సొంతం చేసుకున్నారు. 2006లో బాలీవుడ్ లో హీరోయిన్ గా కెరియర్ స్టార్ట్ చేసిన ఈ బ్యూటీ వెనక్కి తిరిగి చూసుకునే అవకాశం లేకుండా స్టార్ గ మారింది. ఫీమేల్ సెంట్రిక్ సినిమాలతో బాలీవుడ్ స్టార్స్ కి పోటీ ఇచ్చే రేంజ్ కి ఎదిగింది. బాలీవుడ్ ని రూల్ చేస్తున్న కుటుంబాలతో గొడవపడి కూడా ఆమె తన బ్రాండ్ ఇమేజ్ ని అలాగే కొనసాగిస్తోంది. అందుకే బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ గా అందరూ కంగనా రనౌత్ ని చూస్తారు. ప్రస్తుతం చంద్రముఖి 2 సినిమాతో ఆమె ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. ఈ సినిమాలో టైటిల్ రోల్ పోషించిన కంగనా మరల బ్లాక్ బస్టర్ హిట్



కోసం వెయిట్ చేస్తోంది. చంద్రముఖి 2కి ముందు కంగనా రనౌత్ నుంచి వచ్చిన సినిమాలు ఆశించిన స్థాయిలో ప్రేక్షకులకి రీచ్ కాలేదు. మణికర్ణిక తర్వాత ఇప్పటి వరకు ఒక్క హిట్ కూడా పడలేదు. ఇదిలా ఉంటే హీరోయిన్ గా సుదీర్ఘ కాలం కెరియర్ కొనసాగించిన ఈ బ్యూటీ త్వరలో పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రముఖ వ్యాపారవేత్తని ఆమె పెళ్లాడబోతోందని బిటౌన్ లో వినిపిస్తోన్న టాక్. ఈ ఏడాది డిసెంబర్ లో కంగనా రనౌత్ ఎంగేజ్మెంట్ జరగనుందని టాక్ నడుస్తోంది. అలాగే వచ్చే ఏడాదిలో పెళ్లి పీటలు ఎక్కి కొత్త జీవితం స్టార్ట్ చేయనుంది అంటూ గట్టిగా వినిపిస్తోంది. దీనిపై కంగనా రనౌత్ నుంచి ఇప్పటి వరకు ఎలాంటి ఖండన రాలేదు. దీంతో నిజమనే వార్తలు వినిపిస్తున్నాయి. కంగనా రనౌత్ త్వరలో ఎమర్జెన్సీ అనే సినిమాతో దర్శకురాలిగా కూడా తన అదృష్టం పరీక్షించుకోబోతోంది. ఇప్పటికే మణికర్ణిక సినిమాతో దర్శకుడిరాలిగా ఆమె ఎంట్రీ ఇచ్చింది. ఇందిరాగాంధీ పాత్రలో ఈ చిత్రంలో కంగనా రనౌత్ నటిస్తోంది. ఆమె సొంతం ప్రొడక్షన్ లోనే ఈ మూవీ నిర్మాణం జరుగుతోంది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.